
'ఆర్థిక అసమానతలు తొలగకపోతే
రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+8+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 7.00

సంపుటి: 15


సంచిక: 295

ఆదివారం

15-1-2023

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


HAPPY BIRTHDAY
జగనన్న సైనికుడు..
మా జోగన్నకు
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY DEAR LEADER
కె. రామకోటేశ్వరరావు (బాల)
కేతనకొండ, ఇబ్రహీంపట్నం, విజయవాడ.
మండలి రామకృష్ణ
మేనేజింగ్ డైరెక్టర్
Evergreens Aveanues Pvt. Ltd.,


'నా అక్కలూ..చెల్లెళ్లు... తమ్ముళ్ల కళ్లలో వెలుగులు చూసినపుడే నా నిజమైన పుట్టిన రోజు'

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+8+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00 సంపుటి: 15 సంచిక: 295

SUNDAY Special ఆదివారం 15-1-2023

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




### మెరిసిన శ్వేత, షఫాలీ

తొలి అండర్-19 టి20 ప్రపంచకప్‌ను భారత మహిళల జట్టు ఘన విజయంతో మొదలుపెట్టింది. శ్వేత, షఫాలీ వర్మ రాణించడంతో ఏడు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 166/5 పరుగులు చేయగా.. భారత్ 16.3 ఓవర్లలో 170/3 పరుగులు చేసింది.

- వివరాలు 6లో




### క్లీన్‌స్వీప్ లక్ష్యంగా..

తిరువనంతపురంలో నేడు భారత్, శ్రీలంక మధ్య మూడో వన్డే జరగనుంది. మరో విజయంతో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భారత్ భావిస్తుండగా, టి20ల తరహాలో కనీసం ఒక విజయంతోనైనా ముగించి పరువు నిలబెట్టుకోవాలని శ్రీలంక కోరుకుంటోంది.


- వివరాలు 6లో



### జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు

భారత ఆర్చరీ సంఘం నిర్వహిస్తున్న ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్‌లో ఏపీ అమ్మాయి జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు నెలకొల్పింది.

వివరాలు 6లో ▸



### మంచే జరుగుతుంది

పెళ్లాయ్యాక తొలి పండుగ జరుపుకుంటున్న సినీ నటి హన్సిక.. సంక్రాంతి సంబరాల గురించి చెప్పిన విశేషాలు..

వివరాలు 6లో ▸



### నాదల్, జొకోవిచ్‌లపైనే దృష్టి

23వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ లక్ష్యంగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో బరిలోకి దిగుతున్న నాదల్‌తో పాటు జొకోవిచ్‌పై అందరి దృష్టి నెలకొంది.

వివరాలు 6లో ▸



### సాకేత్ జోడీకి టైటిల్

సాకేత్ మైనేని(ఏపీ), యూకీ బాంబ్రీ(ఢిల్లీ) జోడీ బ్యాంకాక్ ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టోర్నీలో విజేతగా నిలిచారు.

వివరాలు 6లో ▸



## 173 రకాలతో విందు భోజనం

**హైదరాబాద్ అల్లుడికి భీమవరం మామ అతిథి మర్యాద**

**సాక్షి, భీమవరం:** గోదావరి జిల్లాలంటేనే వెటకారానికి, మమకారానికి పెట్టింది పేరు. గోదావరి వాసుల అతిథి మర్యాదలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన వ్యాపారవేత్త తటవర్తి నాగభద్రిలక్ష్మీనారాయణ(బద్రి)–సంధ్య దంపతులు తమ అల్లుడు చవల పృథ్వీగుప్తకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 173 రకాల వంటలతో శనివారం విందు భోజనం పెట్టి అబ్బుర పరిచారు. సేమ్యదద్దోజనం, పెసర పునుకుల పలావు, కొబ్బరి పలావు, పెసర వడలు, తమలపాకు బజ్జీ, వంకాయ బజ్జీ, స్వీట్స్‌లో శనగపప్పు బూరెలు, పాకం గారెలు, ఎర్రనూక హల్వా, ఆకు పకోడి, సగ్గుబియ్యం వడలు వంటి రకాలతో పాటు వివిధ పండ్లు, పొడులు, అప్పడాలు, వడియాలు, బిర్యానీలు, పచ్చళ్లు, వేపుళ్లు, పప్పు కూరలు, ఆకు కూరలతో పాటు పలు రకాల ఐస్‌క్రీమ్స్ వడ్డించగా, వీటిలో ఎక్కువ శాతం ఇంటిలోనే తయారు చేయించడం విశేషం.

# దేశానికే తలమానికం

## ప్రభుత్వాస్పత్రుల్లో మానవ వనరుల అందుబాటులో మనమే టాప్

- వైద్యులు, ఇతర సిబ్బంది కొరతకు తావులేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు
- 2019 నుంచి ఇప్పటివరకూ 47,191 పోస్టుల భర్తీ
- దేశవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో 61 శాతం స్పెషలిస్ట్ వైద్యుల కొరత
- అదే మన రాష్ట్రంలో కేవలం 5.4 శాతం మేర మాత్రమే
- ఈ కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- దేశవ్యాప్తంగా గైనకాలజిస్ట్‌ల కొరత 50 శాతం ఉంటే.. ఏపీలో కేవలం 1.4 శాతమే




హైదరాబాద్‌లోని నిమ్స్ తరహాలో ఉత్తరాంధ్ర ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)కు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. 450 పడకల సామర్థ్యం ఉన్న ఈ ఆస్పత్రికి గత టీడీపీ సర్కారు ఒక్క శాశ్వత పోస్టును కూడా కేటాయించలేదు. దీంతో విమ్స్‌ను మానవ వనరుల లేమి తీవ్రంగా వేధించింది. ప్రజారోగ్యంపట్ల చిత్తశుద్ధి కలిగిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక 653 వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది పోస్టులను ప్రత్యేకంగా విమ్స్‌కు కేటాయించింది. ఇందులో ప్రస్తుతం 33 మంది వైద్యులు, 189 స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ సిబ్బంది 52, మినిస్టీరియల్ స్టాఫ్ 86, ఎంఎన్‌ఓ, ఎఫ్‌ఎన్‌ఓ, థియేటర్ అసిస్టెంట్‌లు, ఇతర సిబ్బంది 200 మంది కలిపి 560 మంది ప్రస్తుతం పనిచేస్తున్నారు. మిగిలిన పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ మెరుగైన వైద్య సేవలు లభిస్తున్నాయి.

**సాక్షి, అమరావతి:** విమ్స్ తరహాలోనే రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది లెక్క ఎక్కువైనా పర్లేదు.. తక్కువ కాకుండా ఉండేలా అన్నట్లు సీఎం జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆస్పత్రుల్లో మానవ వనరుల అందుబాటు విషయంలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది. సాధారణంగా ప్రభుత్వాస్పత్రులను వేధించే ప్రధాన సమస్య మానవ వనరుల కొరత. ఈ సమస్యకు చెక్‌పెట్టేలా 2019 నుంచి ఇప్పటివరకూ వైద్యశాఖలో ఏకంగా 47,191 పోస్టుల భర్తీని చేపట్టారు. అంతేకాక.. వైద్యశాఖలో ఏర్పడే ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీచేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఏడాది పొడవునా నియామకాలు చేపట్టడానికి అవకాశం కల్పించారు.

**స్పెషాలిటీ వైద్యుల అందుబాటు 94.6 శాతం**

నిజానికి.. దేశవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. అయితే..

- మన రాష్ట్రంలో 94.6 శాతం మేర స్పెషాలిటీ వైద్యులు ప్రభుత్వాస్పత్రుల్లో అందుబాటులో ఉన్నారు. కేవలం 5.4 శాతం పోస్టులు మాత్రమే

మిగతా 2వ పేజీలో ▶



## ఉత్సాహంగా జల్లికట్టు

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని అనుప్పల్లిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం నిర్వహించిన జల్లికట్టు పోటీలు ఉత్సాహంగా సాగాయి. కోడె గిత్తల కొమ్ములకు కట్టిన బహుమతులను సొంతం చేసుకోవడానికి యువకులు పోటీ పడ్డారు.

- రామచంద్రాపురం(తిరుపతి జిల్లా)



## అరిటాకంత ఆనందం!


సాధారణంగా ఒక అరిటాకులో ఒకరు భోజనం చేస్తారు. మరీ పెద్ద ఆకు అయితే ఇద్దరు తింటారు. ఈ ఫొటోలో కనిపిస్తున్నవారు మాత్రం ఒక్కొక్క ఆకులో ముగ్గురు చొప్పున పది అరిటాకుల్లో సామూహికంగా భోజనం చేశారు. అన్నమయ్య జిల్లా చిట్వేలిలో డాక్టర్ దొండ్లవాగు చంద్రశేఖర్ కుటుంబానికి చెందిన 35 మంది పండుగ సందర్భంగా శనివారం కలుసుకున్నారు. దీన్ని మరపురాని కలయికగా మార్చుకోవాలని భావించారు. వెంటనే అరటితోటలో ఏపుగా పెరిగిన అరిటాకులను తీసుకొచ్చారు. పండుగ భోజనం వడ్డించుకున్నారు. ఆనందాలు పంచుకుంటూ ఆహ్లాదంగా సహపంక్తి భోజనాలు చేశారు.

## ఏపీ సీయూలో అడ్మిషన్లకు నోటిఫికేషన్

**అనంతపురం:** సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఏపీ (ఏపీ సీయూ) 2022–23 విద్యా సంవత్సరానికి సంబంధించి సర్టిఫికెట్, డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇంగ్లిష్ కమ్యూనికేషన్‌లో సర్టిఫికెట్ కోర్సు (50 సీట్లు), డిప్లొమో కోర్సు (50 సీట్లు), మొబైల్ జర్నలిజంలో సర్టిఫికెట్ కోర్సు (50 సీట్లు), డిజిటల్ జర్నలిజంలో డిప్లొమో కోర్సు (50 సీట్లు) అందుబాటులో ఉన్నాయని వీసీ ప్రొఫెసర్ ఎస్.ఎం.కోరి తెలిపారు. సర్టిఫికెట్ కోర్సు కాల వ్యవధి ఆరు నెలలు, డిప్లొమో కోర్సు కాల వ్యవధి ఏడాది ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిజం కోర్సులో అడ్మిషన్ పొందడానికి ప్రెస్, మీడియా వర్కింగ్ ప్రొఫెషనల్స్ మాత్రమే అర్హులని, ఇప్పటికే సెంట్రల్ వర్సిటీలో చదువుతున్న విద్యార్థులు సర్టిఫికెట్, డిప్లొమో కోర్సులను అదనంగా ఏకకాలంలో అభ్యసించవచ్చునని తెలిపారు. సెంట్రల్ వర్సిటీ విద్యార్థులకు 50 శాతం ఫీజు మినహాయింపు ఉంటుందని, మొబైల్ జర్నలిజం సర్టిఫికెట్ కోర్సుకు రూ.15 వేలు, డిజిటల్ జర్నలిజం డిప్లొమో కోర్సు ఫీజు రూ.30 వేలుగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. జనవరి నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, పూర్తి వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చునని తెలిపారు.

## జేఎన్‌టీయూ(ఏ)కి ఈఏపీసెట్ నిర్వహణ

**అనంతపురం:** రాష్ట్రంలో ఏపీ ఈఏపీసెట్(ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)–2023 నిర్వహణ బాధ్యతలు వరుసగా రెండోసారి జేఎన్‌టీయూ(ఏ)కే దక్కాయి. ఈఏపీసెట్ రాష్ట్ర కన్వీనర్ బాధ్యతలను ప్రొఫెసర్ బి.శోభాబిందుకు అప్పగించారు. సెట్ చైర్మన్‌గా జేఎన్‌టీయూ(ఏ) వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్దన వ్యవహరించనున్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన శోభాబిందు తొలి మహిళా కన్వీనర్‌గా గుర్తింపు దక్కించుకున్నారు. ఈఏపీసెట్‌కు గతేడాది 3,01,000 దరఖాస్తులు వచ్చాయి. ఈ ఏడాది దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఇక ఎంసీఏ, ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీ



ఐసెట్–2023 నిర్వహణ బాధ్యతలు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి దక్కాయి. తొలిసారి ఎస్కేయూకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఐసెట్ చైర్మన్‌గా ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి వ్యవహరించనున్నారు. ఐసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ పి.మురళీకృష్ణను నియమించారు.

కుప్పంలోనూ టీడీపీ జెండా

## పీకేయడం ఖాయం



- ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచే జీవోను కాలుస్తారా?
- ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా?
- 2019 నుంచే రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి
- సంక్షేమం, అభివృద్ధిని చూసి బాబు ఓర్వలేకుండా ఉన్నారు
- టీడీపీ గూండాలు గొడవలు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా?
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజం

- వివరాలు 2లో

## మండలానికో డీసీసీబీ శాఖ

- మూడేళ్లలో 30 కొత్త బ్రాంచ్‌లు
- కొత్తగా మరో 160 బ్రాంచ్‌లకు ప్రతిపాదనలు
- 12 బ్రాంచ్‌లకు అనుమతులు
- ఉగాది కల్లా కనీసం వంద మండలాల్లో కొత్త బ్రాంచ్‌లు
- సహకార బ్యాంకుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం




**సాక్షి, అమరావతి:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సహకార బ్యాంకింగ్ రంగంలో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్న ఏపీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్) సేవలను మరింత విస్తరిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు మారుమూల గ్రామాల ప్రజల ఆర్థిక స్థితిగతులను కూడా మెరుగుపరిచే లక్ష్యంతో మండలానికో సహకార బ్యాంకు ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం సంకల్పించింది. గత మూడేళ్లలో రాష్ట్రంలో కొత్తగా 30 బ్రాంచ్‌లు ఏర్పాటు చేశారు. 332 మండలాల్లో బ్రాంచ్‌ల్లేవని గుర్తించారు. ఈ మండలాల్లోనూ బ్రాంచ్‌ల ఏర్పాటుకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)ల నుంచి ఆప్కాబ్

మిగతా 2వ పేజీలో ▶

## విశాఖలో.. భద్రతకు భరోసా

- మహిళ, బాలలు, రోడ్, సైబర్ సేఫ్టీపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి
- సీసీటీవీ, సైబర్ ల్యాబ్ వంటి ఆధునిక రక్షణ వసతులు ఏర్పాటు
- విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వీసీఎస్‌సీ) ఏర్పాటుకు సీపీ శ్రీకాంత్ చొరవ

2లో






## సైకత శిల్పం.. పల్లె పడుచు రూపం


సనత్‌కుమార్

**చిల్లకూరు(తిరుపతి జిల్లా):** తిరుపతి జిల్లా చిల్లకూరు మండలంలోని ఏరూరు గ్రామానికి చెందిన సైకత శిల్పకారుడు మంచాల సనత్‌కుమార్ తీగపాలెం సమీపంలోని సముద్ర తీరాన శనివారం పల్లె పడుచు సైకత శిల్పం రూపొందించాడు. సంక్రాంతి వేళ ఓ యువతి ఇంటి ముంగిట రంగవల్లులను తీర్చిదిద్దుతున్నట్లుగా ఉన్న శిల్పం అందర్నీ ఆకట్టుకుంటుంది.

# సౌండ్ లేకుండా.. సరికొత్తగా

- పవన విద్యుత్ ఉత్పత్తికి కొత్త మార్గం
- తెరపైకి 'రూఫ్‌టాప్ విండ్ టెక్నాలజీ'
- సోలార్ ప్యానల్స్ కంటే 50 శాతం ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి
- ఇంటిపై కదిలే యంత్రాలు ఉండవ్..
- శబ్ద కాలుష్యానికి ఆస్కారం లేకుండానే 'విద్యుత్'
- తక్కువ ఖర్చుతో సులభంగా ఏర్పాటు చేసుకోవచ్చు



**సాక్షి, అమరావతి:** విద్యుత్ ఉత్పత్తికి కాదేదీ అనర్హం అంటున్నారు శాస్త్రవేత్తలు. ఇప్పటికే రకరకాల మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తి చేసిన శాస్త్రవేత్తలు.. తాజాగా 'రూఫ్‌టాప్ విండ్ ఎనర్జీ'ని కనుగొన్నారు. ఈ కొత్త టెక్నాలజీతో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి రంగం కొత్తపుంతలు తొక్కనుంది. శిలాజ ఇంధనాల వినియోగం లేని భవిష్యత్ కోసం, కర్బన ఉద్గారాలను తగ్గించి పర్యావరణాన్ని కాపాడటం కోసం ఈ సరికొత్త సాంకేతికత సహాయపడుతుందని శాస్త్రవేత్తలు, నిపుణులు చెబుతున్నారు. అనేక ఏళ్లుగా బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో 2070 నాటికి మన దేశంలో కర్బన ఉద్గారాల తీవ్రతను జీరో స్థాయికి తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇందుకోసం బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి రంగాల స్థానంలో పవన, సౌర వంటి పునరుత్పాదక వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడంపై దృష్టి సారించాయి. దానికి తగ్గట్టే సోలార్ ప్యానళ్ల ధరలో స్థిరమైన తగ్గుదల వల్ల.. రూఫ్‌టాప్ సోలార్ పవర్ ఇన్‌స్టలేషన్‌లు పెరిగాయి. కానీ సూర్యుడు రోజులో కొంత సమయం తప్ప కనిపించడు. సూర్య ప్రకాశ సమయంలో ఉత్పత్తి అయిన విద్యుత్‌ను నిల్వ చేయాలంటే బ్యాటరీలకు చాలా ఖర్చు చేయాలి. కొన్ని భవనాలపై ఎండ సరిగ్గా పడదు. వాటిపై సోలార్ రూఫ్ టాప్ పెట్టలేరు. ఇలాంటి పరిస్థితుల వల్ల సౌరశక్తితో నడిచే భవనాలు.. రాత్రి వేళ గ్రిడ్ నుంచి విద్యుత్‌ను తీసుకుంటున్నాయి. ఫలితంగా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని కొనసాగించాల్సి వస్తోంది. భవిష్యత్‌లో ఈ సమస్యకు 'రూఫ్‌టాప్ విండ్ ఎనర్జీ' సాంకేతికత పరిష్కారం చూపించనుంది. యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్ స్పిన్ ఆఫ్ ఏరోమైన్ టెక్నాలజీస్.. రూఫ్‌టాప్ విండ్ ఎనర్జీ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది.

### తక్కువ ఖర్చు.. తక్కువ స్థలంలో



ఇది పవన విద్యుత్‌కు సంబంధించిన సంప్రదాయ టర్బైన్ లాగా ఉండదు. ఇది ఎయిర్‌ఫాయిల్‌లతో చుట్టిన ట్యాంక్ లాంటి సిలిండర్‌లా ఉంటుంది. గాలి ఆ ఎయిర్ ఫాయిల్‌లను తాకినప్పుడు.. సిలిండర్ కింద అంతర్గత ప్రొఫెల్లర్ ద్వారా భవనాన్ని తాకిన గాలిని పీల్చుకునే ప్రతికూల పీడనాన్ని సృష్టించడం ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. సాధారణ టర్బైన్ కంటే చిన్నగా ఉండే ఈ విండ్ టర్బైన్ గంటకు 5 మైళ్ల కంటే తక్కువ గాలి వేగంతో పనిచేస్తుంది. ఈ టర్బైన్‌లు రాత్రిపూటే కాదు ఆకాశం మేఘావృతమైన పరిస్థితుల్లో కూడా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. నివాస భవనాల పైకప్పులపై చిన్న టర్బైన్లు, మైదానాలు, కొండలు, సముద్రాలపై పెద్ద టర్బైన్లు ఏర్పాటు చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయొచ్చు. ఇవి సౌర విద్యుత్ కంటే 50 శాతం ఎక్కువ శక్తిని అందిస్తాయి. అలాగే వీటి ఏర్పాటుకు సోలార్ ప్యానళ్లు తీసుకునే పైకప్పు స్థలంలో కేవలం 10 శాతం స్థలం చాలు. శబ్ద కాలుష్యం కూడా ఉండదు. దాదాపు నిశ్శబ్దంగానే పనిచేస్తాయి. సోలార్ రూఫ్ టాప్ కంటే తక్కువ ఖర్చులోనే దీనిని ఏర్పాటు చేసుకోవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ఏడాదిలోనే ఈ కొత్త విద్యుత్ సాంకేతికతను మార్కెట్‌లోకి తీసుకురానున్నారు. అందుకు అనుగుణంగా పలు దేశాల్లో పరికరాల ఉత్పత్తి కూడా జరుగుతోంది.

## గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.



# మండలానికో డీసీసీబీ శాఖ

▶ మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదనలు కోరింది. ఉగాదిలోగా కనీసం వంద మండలాల్లో కొత్త బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది.

మూడంచెల పద్ధతిలో ఏర్పాటైన ఆప్కాబ్‌కు రాష్ట్రంలో సొంతంగా 18 జిల్లా బ్రాంచ్‌లున్నాయి. ఆప్కాబ్‌కు అనుబంధంగా 13 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు చెందిన 418 శాఖల ద్వారా సేవలందిస్తోంది. డీసీసీబీల పరిధిలో 1997 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు (పీఏసీఎస్) ఉన్నాయి. ఆప్కాబ్ పరిధిలో కొత్తగా ఆరు శాఖల ఏర్పాటు చేయనున్నారు. కొత్త బ్రాంచ్‌ల ప్రతిపాదనల కోసం ఆప్కాబ్ రాసిన లేఖకు స్పందించిన డీసీసీబీలు ఇప్పటివరకు 154 బ్రాంచ్‌లకు ప్రతిపాదనలు పంపాయి. అత్యధికంగా వైఎస్సార్ డీసీసీబీ పరిధిలో 34, గుంటూరులో 25, ప్రకాశంలో 20, ఏలూరులో 19, విజయనగరంలో 16, నెల్లూరులో 14, విశాఖపట్నంలో 13, చిత్తూరులో 10, కర్నూలులో 3 బ్రాంచ్‌లకు ప్రతిపాదనలు వచ్చాయి. ఆప్కాబ్ శాఖలతో కలిపి మొత్తం 160 శాఖల ప్రతిపాదనలు అధికారులు నాబార్డుకు పంపారు. నాబార్డు నుంచి ఆర్బీఐకి పంపుతున్నారు. ఆర్బీఐ అనుమతించి లభించిన వెంటనే శాఖల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటారు. ఆప్కాబ్ ఏర్పాటు చేసే 6 శాఖలకు, విజయనగరం డీసీసీబీ పరిధిలో ఏర్పాటు చేసే 6 శాఖలకు ఆర్‌బీఐ నుంచి అనుమతులు వచ్చాయి. సంక్రాంతి తర్వాత వీటిని ఏర్పాటు చేయనున్నారు. మిగతా 148 ప్రతిపాదనల్లో 128 నాబార్డు వద్ద, 20 ఆర్‌బీఐ పరిశీలనలో ఉన్నాయి.

### ఆర్‌బీఐ అనుమతి తప్పనిసరి

ఇప్పటివరకు కొత్త బ్రాంచ్‌ల ఏర్పాటుకు వార్షిక ప్లాన్, బ్రాంచ్ వయబిలిటీ రిపోర్టులతో డీసీసీబీ పాలక వర్గం సిఫార్సుతో ఆప్కాబ్‌కు పంపాలి. అక్కడి నుంచి నాబార్డుకు, ఆపై కమిషనర్ ఫర్ కోఆపరేటివ్ అండ్ రిజిస్ట్రార్ ఫర్ కోఆపరేటివ్ సొసైటీ (సీసీ అండ్ ఆర్‌సీ)కి పంపిస్తారు. సీసీ అండ్ ఆర్‌సీ అనుమతిస్తే కొత్త బ్రాంచ్‌లు ఏర్పడినట్టే. ఇటీవల బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్టు (బీఆర్)లో తెచ్చిన సవరణ ప్రకారం ప్రభుత్వ, సహకార బ్యాంకుల కొత్త శాఖలకు విధిగా ఆర్‌బీఐ అనుమతి తీసుకోవాలి.

### బ్యాంక్ లేని మండలం ఉండదు

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలానికో బ్రాంచ్ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 30 బ్రాంచ్‌లు ఏర్పాటు చేశాం. 160 మండలాల్లో కొత్త బ్రాంచ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. 12 బ్రాంచ్‌లకు అనుమతులొచ్చాయి. మిగిలిన మండలాల్లో కూడా అనుమతులు రాగానే బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తాం. వచ్చే రెండేళ్లలో బ్రాంచ్ లేని మండలం లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన.

– వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

# కుప్పంలోనూ టీడీపీ జెండా పీకేయడం ఖాయం

సదుం (చిత్తూరు జిల్లా): వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో కూడా టీడీపీ జెండా పీకేయటం ఖాయమని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు. సంక్రాంతి పండుగ నాడు కూడా చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గోదావరి పుష్కరాల్లో షూటింగ్ కోసం 29 మందిని, మొన్న కందుకూరులో 8 మందిని, గుంటూరులో ముగ్గురిని పొట్టన పెట్టుకొని మళ్లీ వారిపైనే బాబు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రోడ్ల మీద, ఇరుకు సందుల్లో సభలు పెట్టి జనాన్ని చంపుతుంటే.. జీవో నంబర్ 1ను తెచ్చామని, ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉండే జీవోను భోగి మంటల్లో కాలుస్తారా..? ప్రజల ప్రాణాలంటే మీకు లెక్కలేదా అంటూ ధ్వజమెత్తారు. కాల్చాల్సింది జీవోని కాదని, బాబు బుద్ధిని అని చెప్పారు. శనివారం సదుం మండలం యర్రాతివారిపల్లెలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు క్యారెక్టర్ లేని వ్యక్తి అని ధ్వజమెత్తారు. గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి పైన, ఇప్పుడు జగన్‌మోహన్ రెడ్డి పైన, మంత్రుల పైన ఏడుస్తున్నారని అన్నారు. చిత్తూరు జిల్లాలో ఎప్పుడూ మెజార్టీ సాధించలేకపోవడం, అధికారం పోయిందనే బాబు ఏడుపుకి కారణమన్నారు. 2024 తర్వాత రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని చంద్రబాబు అంటున్నారని, ఆయనకు అల్జీమర్స్ వ్యాధి ఎక్కువ అవ్వడం వల్ల మధ్యలో 2019 సంగతి మర్చిపోయారని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ సీఎం అయినప్పటి నుంచే రాష్ట్రానికి మంచి రోజులు మొదలయ్యాయని, చంద్రబాబు పీడ రాష్ట్రానికి వదిలిందని తెలిపారు. దేశచరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని స్పష్టం చేశారు. వాటిని చూసి చంద్రబాబు ఓర్వలేకుండా ఉన్నారని చెప్పారు. పుంగనూరులో టీడీపీ రౌడీలు, గూండాలు గొడవలు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా, కేసులు పెట్టకూడదా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో తమ మీద అక్రమంగా కేసులు పెట్టి, ఎంపీ మిథున్ రెడ్డిని జైలులో కూడా పెట్టించారని, పుంగనూరులో అభివృద్ధిని అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. అప్పుడు కూడా బాబు ఏడవాల్సిందేనని అన్నారు. హత్యా రాజకీయాలు మొదలు పెట్టింది చంద్రబాబేనని గుర్తుచేశారు. కాపు నాయకుడు వంగవీటి మోహన్ రంగాని, పింగళి దశరథరామ్‌ని హత్య చేయించింది ఎవరు అని బాబును ప్రశ్నించారు.

# విశాఖలో.. భద్రతకు భరోసా

దొండపర్తి (విశాఖ దక్షిణ): నేర నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా విశాఖను సురక్షిత నగరంగా తీర్చిదిద్దనున్నారు. ఇందుకోసం నగర పోలీస్ శాఖ కసరత్తు చేస్తోంది. ప్రత్యేకంగా సొసైటీ ఫర్ విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్(వీసీఎస్‌సీ) ఏర్పాటుకు నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్ సంసిద్ధులయ్యారు. ఇందుకోసం పరిశ్రమలు, ఐటీ, హెల్త్‌కేర్, ఫార్మా, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ వంటి పలు రంగాలకు చెందిన ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రశాంత విశాఖకు చేపట్టాల్సిన చర్యలపై చర్చిస్తున్నారు.

### కాస్మోపాలిటన్ సిటీగా..

విశాఖ పారిశ్రామిక, ఐటీ, పర్యాటక ఇలా అన్ని రంగాల్లో విశేషాభివృద్ధి దిశగా పయనిస్తోంది. దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున పరిశ్రమలు నగరానికి తరలివస్తున్నాయి. అలాగే విశాఖ అందాలను తిలకించేందుకు విదేశీ పర్యాటకులు సైతం ఆసక్తి చూపిస్తున్నారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న విశాఖ కాస్మోపాలిటన్ సిటీగా రూపాంతరం చెందుతోంది. సిటీ ఆఫ్ డెస్టినీగా పేరుపొందిన విశాఖను ప్రశాంత నగరంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.

### కొత్తగా వీసీఎస్‌సీ ఏర్పాటుకు చర్యలు

నగరంలో నేర నియంత్రణ కోసం ఇప్పటికే ప్రధాన జంక్షన్లు, ప్రాంతాల్లోనే కాకుండా కాలనీల్లోనూ పోలీస్ శాఖతో పాటు జీవీఎంసీ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాయి. అయితే నగర పరిధి విస్తరిస్తుండడం, కొత్తగా పరిశ్రమలు ఏర్పాటవుతుండడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖకు వస్తుండడంతో మరింత భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పోలీస్ శాఖ గుర్తించింది. దీనికి అనుగుణంగా నిఘా వ్యవస్థను మరింత విస్తృతం చేయాలని నిర్ణయించింది. దీనికి పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, ప్రజల నుంచి సహాయ సహకారాలు అవసరమన్న విషయాన్ని అన్ని వర్గాల వారికి అవగాహన కలిగిస్తున్నారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ముఖ్యంగా మహిళలు, పిల్లల భద్రత, రోడ్ సేఫ్టీ, సైబర్ సేఫ్టీ, క్రైం మానిటరింగ్ వంటి రక్షణ చర్యలను మరింత పకడ్బందీగా అమలయ్యే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ నిర్ణయించారు. ఇందుకోసం సీసీటీవీ, సైబర్ ల్యాబ్ వంటి సాంకేతికతను పెంపొందించేందుకు సొసైటీ ఫర్ విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వీసీఎస్‌సీ) ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

### సాంకేతికతతో నేరాలకు అడ్డుకట్ట



అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరుచుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ చేపట్టాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. సొసైటీ ఫర్ విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసి.. అందులో అందరి భాగస్వామ్యం అవసరమన్న విషయాన్ని తెలియజేస్తున్నాం.

–సీహెచ్.శ్రీకాంత్, విశాఖ పోలీస్ కమిషనర్

# దేశానికే తలమానికం

▶ మొదటి పేజీ తరువాయి

ఖాళీగా ఉండగా భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

- ఇదే క్రమంలో దేశవ్యాప్తంగా స్పెషలిస్ట్ వైద్యులను ఓసారి పరిశీలిస్తే.. ప్రభుత్వాస్పత్రుల్లో 39 శాతం మేర మాత్రమే ఉంటోంది. 61 శాతం మేర స్పెషలిస్ట్ వైద్య పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి.
- అదే విధంగా గైనకాలజీ పోస్టులు దేశవ్యాప్తంగా 50 శాతం మేర ఖాళీగా ఉండగా మన రాష్ట్రంలో కేవలం 1.4 శాతం మేర మాత్రమే కొరత ఉంది.
- ఇక స్టాఫ్ నర్సులు దేశవ్యాప్తంగా 27 శాతం మేర కొరత ఉంటే, మన దగ్గర ఏమాత్రం కొరతలేదు.

### డీఎంఈలో 12, ఏపీవీవీపీలో 9

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ (ఏపీవీవీపీ) ఆస్పత్రుల్లో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య పోస్టుల భర్తీకి 2019 నుంచి ఇప్పటికి వరుసగా నోటిఫికేషన్లు జారీచేశారు. డీఎంఈలో 12 నోటిఫికేషన్ల ద్వారా 1,445 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేశారు. అదేవిధంగా ఏపీవీవీపీ పరిధిలో 9 నోటిఫికేషన్ల ద్వారా 1,471 వైద్య పోస్టులను నింపారు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడానికి ముందు 1,250కు పైగా వైద్య పోస్టులు ఒక్క ఏపీవీవీపీ ఆస్పత్రుల్లోనే ఖాళీగా ఉన్నాయి. వీటికి స్టాఫ్ నర్సు, పారామెడికల్, ఇతర సిబ్బంది పోస్టులు అదనం. ఇలాంటి పరిస్థితుల్లో తొమ్మిది నోటిఫికేషన్లు ఇవ్వడం ద్వారా 277 గైనిక్, 234 మత్తు, 146




పీడియాట్రిషియన్, 168 మంది జనరల్ సర్జన్, 55 ఆర్థో, 78 ఆప్తమాలజీ వంటి స్పెషాలిటీల్లో, మిగిలిన పోస్టులు ఇతర స్పెషాలిటీల్లో భర్తీచేశారు.

### స్పెషలిస్టుల కోసం ప్రత్యేక చర్యలు..

ఇక గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో పనిచేయడానికి స్పెషాలిటీ వైద్యులు ముందుకు రాకపోతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ.రెండు లక్షలు, గిరిజన ప్రాంతాల్లో రూ.2.5 లక్షల చొప్పున వేతనాలిచ్చి వైద్యుల నియామకం చేపట్టింది. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వైద్యులు ముందుకు రాకపోతుండటంతో ఈ వేతనాలతో పాటు, అదనంగా అలవెన్స్‌లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ క్రమంలో 68 మంది వైద్యులు తమకు ఎంత వేతనం కావాలో తెలియజేస్తూ బిడ్డింగ్‌లు దాఖలు చేశారు. వీటిని పరిశీలించి సంక్రాంతి అనంతరం అధికారులు ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

### చాలా ఏళ్ల తర్వాత..

ప్రభుత్వం చూపిన చొరవతో గత కొన్నేళ్లుగా స్పెషలిస్ట్ వైద్యులు లేని మారుమూల, గిరిజన ఆస్పత్రుల్లో ప్రస్తుతం స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి వచ్చారు. ఏఎస్ఆర్ జిల్లా చింతూరు ప్రభుత్వాస్పత్రికి 2015 తర్వాత మొదటిసారి ఈ ప్రభుత్వంలో గైనిక్, అనస్తీషియా వైద్యులు అందుబాటులోకి వచ్చారు. ఇదే జిల్లాల్లోని కూనవరం ఆస్పత్రిలో కూడా జనరల్ సర్జన్ వైద్యుడిని నియమించారు. ఈ రెండు ఆస్పత్రుల్లో పనిచేయడానికి ఇద్దరు పీడియాట్రిషియన్ వైద్యులు బిడ్డింగ్ వేశారు. వచ్చే వారంలో వీరి నియామకం ఖరారయ్యే అవకాశం ఉంది.

### వీలైనంత త్వరగా మిగిలిన పోస్టుల భర్తీ

సీఎం జగన్ ఆదేశాల మేరకు ఆస్పత్రుల్లో అన్ని పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే మెజారిటీ శాతం పోస్టులు భర్తీచేసేశాం. స్పెషలిస్ట్, సూపర్ స్పెషలిస్ట్ వైద్యుల అందుబాటు గతంతో పోలిస్తే చాలా పెరిగింది. మానవ వనరులు పుష్కలంగా ఉండటంతో ఓపీ, ఐపీ, సర్జరీలు పెరిగాయి.

– డాక్టర్ వినోద్‌కుమార్, కమిషనర్ ఏపీవీవీపీ, డీఎంఈ

# దేవుడు ఎవర్నీ బాధపెట్టడు

- టీటీడీ ఈఓ ధర్మారెడ్డి తనయుడి సంస్మరణ సభలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



ప్రసంగిస్తున్న చాగంటి కోటేశ్వరరావు

తిరుచానూరు (తిరుపతి జిల్లా) :దేవుడు ఎవరినీ బాధపెట్టడని, అందరినీ కాపాడేందుకే అవతరించాడని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. టీటీడీ ఈఓ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళిరెడ్డి సంస్మరణ సభ శనివారం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎవరైనా తప్పులుచేస్తే భగవంతుడు శిక్షించడని, ఏదో ఒక రూపంలో సరిచేసేలా చెప్తాడన్నారు. ధర్మారెడ్డి కుమారుడు కర్మఫలం పూర్తిచేసుకుని వెళ్లాడు తప్ప ఆయన తండ్రిచేసిన తప్పులకు దేవుడు వేసిన శిక్ష అనడం మూర్ఖత్వమన్నారు. పుత్రశోకంతో బాధపడుతున్న ధర్మారెడ్డి దంపతులకు ప్రతిఒక్కరూ బాసటగా నిలవాలని ఆకాంక్షించారు. పుత్ర శోకం నుంచి తేరుకోక ముందే స్వామి చెంతకు వచ్చి భక్తులకు సేవచేయడం ధర్మారెడ్డి ఆత్మస్థైర్యానికి నిదర్శమని చెవిరెడ్డి అన్నారు.

### అభాండాలు కలచివేశాయి

కర్మఫలంతో తన బిడ్డ చనిపోతే స్వామి సన్నిధిలో తప్పులు చేసినందుకు దేవుడు శిక్షవేశాడని తనపై అభాండాలు వేయడం మనస్సును కలచి వేసిందని ధర్మారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. శ్రీవారి ఆలయం నుంచి పరకామణి బయటకు మార్చాననీ, శ్రీవారికి తిరుప్పావై సేవను రద్దుచేశాననీ, తన స్వగ్రామంలో శిథిలమైన నాగులకట్ట, వేణుగోపాలస్వామి ఆలయ జీర్ణోద్ధరణ కోసం విగ్రహాలను తొలగించడంవల్ల దేవుడిలా శిక్షించారని ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ఇవన్నీ ఆగమ పండితుల సలహా, పాలక మండలి ఆమోదాలతో భక్తుల సౌకర్యార్థం చేసినవే అని ఆయన స్పష్టంచేశారు. సంస్మరణ సభ సందర్భంగా పలువురు టీటీడీ ఉద్యోగులు రక్తదానం చేశారు.



**నాన్నా..! ఏమైంది నీకు**
నిద్రిస్తున్న కొడుకు, కుమార్తెపై తండ్రి గొడ్డలితో దాడి చేసి తాను ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ప్రొద్దుటూరు మండలంలో జరిగింది. - 4లో



**ఆత్మీయులను కలుపుకొంటా..**
నా ఆత్మీయులను హృదయపూర్వకంగా కలుపుకొంటా, పార్టీలోని కలుపు మొక్కలను ఏరివేస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి తెలిపారు. - 4లో



గరిష్టం/కనిష్టం
31.7/14.8

**వాతావరణం**
జిల్లాలో శనివారం 14.8 – 31.7 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.7 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
-కడప అగ్రికల్చర్





రాజారెడ్డివీధిలో భోగి మంటలు

● భోగిమంటల వెచ్చదనం
● పిండివంటల కమ్మదనం
● రంగవల్లుల చక్కదనం

# సంక్రాంతి ప్రభ

**ఆకాశాన గాలిపటాల సందడులు.. వాకిళ్లలో రంగవల్లులు.. ఇంటింటా పిండివంటల ఘుమఘుమలు.. డూడూ బసవన్నల విన్యాసాలు.. అందరినీ ఒక్కటి చేసే వేడుక.. సంస్కృతిని కళ్లకు కట్టే వైభోగ సంక్రాంతి.. ముచ్చటైన మూడు రోజుల పండగతో పల్లెసీమలు కళకళలాడుతున్నాయి.**

కడప కల్చరల్: ఏడాదిగా ఎదురుచూస్తున్న పెద్ద పండుగ సంక్రాంతి రానే వచ్చింది. పరవశింప చేసే వాతావరణం.. పంటలు దండిగా ఇంటికి చేరతాయన్న ధీమా. రైతన్న కులాసాగా ఉన్న సమయంలో ఆశల ప్రతిరూపంగా అందరి ఇంట ఆనందాలు నెలకొనేలా కొత్త కాంతి వచ్చింది. ఒకవైపు ఓమిక్రాన్ భయం తరుముతూనే ఉన్నా వ్యాక్సిన్ అండతో జిల్లా వాసులు ఈ పండుగను ఘనంగా స్వాగతించారు. భోగిమంటలు, ప్రతి ఇంటి ప్రాంగణంలో మెరిసే రంగురంగుల రంగవల్లులు, గంగిరెద్దుల సందళ్లు, హరిదాసుల సంకీర్తనలు, బంధువులతో కళకళలాడిన ఇళ్లు, ఆనందాలు చల్లిన లోగిళ్లు అంతటా సంక్రాంతి సందడి.

**సందడిగా.. సంప్రదాయంగా**

ఉదయం, సాయంత్రం వేళల్లో పెద్దలు పిల్లలకు రేగుపండ్లతో ప్రత్యేకంగా భోగి స్నానాలు చేయించారు. పలుచోట్ల ఇళ్లలో గౌరీమాత పూజలు నిర్వహించారు. ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు. కొందరు అర్ధరాత్రి సమయానికే ముగ్గులు వేయడం పూర్తి చేయగా, మరికొందరు తెల్లవారుజామున 4 గంటల నుంచి రంగవల్లులు తీర్చారు. ముగ్గుల మధ్య గొబ్బెమ్మను ఉంచి పూలతో అలంకరించారు. పేడ లభించకపోవడంతో చిన్న ముంతలకు పసుపు కుంకుమలు రాసి పూలు పెట్టి ముగ్గు మధ్యలో ఉంచారు. చిన్నారులు, పెద్దలు పోటీలుపడి గాలిపటాలను ఎగురవేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలను ప్రోత్సహిస్తూ పలుచోట్ల ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పలు కుటుంబాల్లో సంప్రదాయంగా పొంగళ్లు పెట్టుకుని పూజలు చేశారు. మరికొన్నిచోట్ల సంప్రదాయంగా దోసెలను ఆరగించారు. విదేశాల్లో, పెద్ద నగరాల్లో స్థిరపడిన వారు, ఉద్యోగాలు చేస్తున్న వారు తరలి రావడంతో కొన్ని ఇళ్లల్లో బంధువుల సందడి కనిపించింది. దేశంలోని ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు కరోనా కారణంగా ముందునుంచే వర్క్ ఫ్రం హోంలో ఉండడంతో కుటుంబంలో అందరూ పండుగ చేసుకునే అవకాశం లభించింది. ఉన్నంతలో సంప్రదాయాలను పాటిస్తూ సంక్రాంతిలో తొలిరోజు పండుగ భోగిని ఘనంగా నిర్వహించుకుని సంక్రాంతి లక్ష్మికి ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం మకర సంక్రాంతి పేరిట పెద్దల పండుగను నిర్వహించేందుకు ఏర్పాట్ల హడావుడిలో మునిగిపోయారు.



**సంబరాలు ప్రారంభం**


శనివారం భోగి పండుగతో సంక్రాంతి సందడి ప్రారంభం కావడం శుభప్రదంగా భావించారు. తెల్లవారుజామున 4 గంటల నుంచే వీధులు మేల్కొన్నాయి. వీధుల్లో, రోడ్ల కూడళ్లలో స్థానిక యువకుల బృందాలు, ప్రజలు పెద్ద ఎత్తున భోగి మంటలు వేశారు. పలుచోట్ల అర్ధరాత్రి నుంచే స్థానిక యువకుల ఆధ్వర్యంలో భారీగా భోగి మంటలు వెలిగాయి. ఇళ్లలో ఉన్న పాత సామగ్రి, వీధుల్లోని చెత్తాచెదారాలు అన్నీ భోగిమంటల్లోకి చేరాయి. ప్రత్యేకించి యువకులు, పిల్లలు ఉత్సాహ భరితంగా భోగి మంటలు వేసుకున్నారు. పలువురు పండుగను స్వాగతిస్తూ బాణసంచా పేల్చి ఆనందించారు. మరికొందరు యువకులు ద్విచక్ర వాహనాలపై వీధుల్లో వేగంగా వెళుతూ 'హ్యాపీ సంక్రాంతి' అంటూ తమదైనశైలిలో శుభాకాంక్షలు తెలుపుతూ హడావుడి చేశారు.



ఆర్ట్స్ కళాశాల మైదానంలో భోగి మంటలు

# సంక్షేమ శోభ

● సంక్షేమ సంక్రాంతి కళతో పండగ నిర్వహణ
● ప్రజల్లో సంతృప్త స్థాయి పెరిగేలా నవరత్నాల పథకాలు
● సమృద్ధిగా సాగునీరు, పచ్చటి పొలాలతో పల్లెసీమల్లో కళకళ
● అటు అన్నదాతలు మొదలుకొని... ఇటు అక్కాచెల్లెమ్మల వరకు అందరిలో ఆనందం
● చేతిలో నగదు..మోముపై చిరునవ్వు ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం
● జిల్లా ఘనతను చాటే పర్యాటక ప్రాంతాల అభివృద్ధి



కడప కల్చరల్: ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ కొత్త క్రాంతితో కనిపిస్తోంది. ఎప్పటిలా అరకొర ఆర్థిక వనరులతో కటకటలాడుతూ సంక్రాంతిని నిర్వహించుకునే పరిస్థితి నేడు లేదు. అన్ని వర్గాలలో సంతృప్త స్థాయి పెరిగేలా నవరత్నాలతో ఆణిముత్యాల్లాంటి సంక్షేమ పథకాల అమలు జిల్లాలో జోరుగా సాగుతోంది. వ్యవసాయం దండగని వ్యాఖ్యానించిన వారికి సమృద్ధిగా సాగునీరు, పచ్చగా ఉన్న పల్లెలు సమాధానం చెబుతున్నాయి. సంక్షేమ సంక్రాంతి కళతో పండుగ నిర్వహించుకునేందుకు సిద్ధపడటం విశేషం. గ్రామ సీమల్లో సాగు, తాగునీటికి కొరత లేదు. గిట్టుబాటు ధర లభిస్తోందని రైతుకు భరోసా. పిల్లల చదువులకు విద్యా దీవెన, వసతి దీవెన, నాడు–నేడుతో బడిని అందలం ఎక్కించేందుకు ఆహ్వానం. నిరుద్యోగ యువతకు లక్షలాది ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు. చిన్న వ్యాపారులకు నగదు సాయం. సొంతింటి కల నెరవేరనుందని అక్కచెల్లెమ్మల ఆనందం. అవ్వాతాతలకు ఠంచనుగా పింఛన్. బీసీ మహిళలకు ఆర్థిక భరోసా, ఆటో, ట్యాక్సీవాలు, చిరువ్యాపారాలు సాగించే వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న పలు పథకాలు, ప్రజాప్రతినిధులుగా ఊహించని విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు చైర్మన్ల పదవులు. ఇన్ని సరికొత్త పథకాలు నాడు డాక్టర్ వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలకు పునర్జీవనం కల్పించడమే కాకుండా కొత్తగా పలు సేవలు అందించేలా రాష్ట్రంలోని సంక్షేమ పథకాల కాంతులతో జిల్లా కళకళలాడుతోంది. ముందెన్నడూ లేని ఈ సంతోషాలతో ప్రజలకు ఈ సంవత్సరం సరికొత్త కాంతి.. అందుకే దీన్ని సంక్షేమ సంక్రాంతిగా భావిస్తున్నారు.

● డాక్టర్ వైఎస్సార్ హయాంలోని ప్రజా సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా కొనసాగించడమే కాదు.. తాను ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన నవరత్నాల పథకాలను పకడ్బందీగా అమలు చేస్తుండడం, చెప్పినవి పద్దైతే.. చెప్పనివి పాతిక అన్నట్లు కొనసాగుతున్న పచ్చని సంక్షేమ పథకాలు. పథకాలన్నీ నిర్దేశిత గడువులో పూర్తి చేసేందుకు జరుగుతున్న అవిరళ కృషి జిల్లాను పారిశ్రామికంగా ఎవరూ ఊహించని విధంగా జమ్మలమడుగులో ఉక్కు ఫ్యాక్టరీ, కొప్పర్తి పారిశ్రామికవాడలో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్, బద్వేలు సమీపంలో సెంచరీ ప్లైబోర్డ్స్ పరిశ్రమను ఏర్పాటు చేయడంతో పరుగులు తీస్తున్న పారి శ్రామిక ప్రగతి. అందులో 50 వేలకు పైగా ఉద్యోగాల కల్పనకు శ్రీకారం. ఇలా ఎన్నో, మరెన్నో సంక్షేమ పథకాల అమలుతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక లాభం చేకూరుతోంది.

# తిను.. తిల్లాడు!

● నవతరంలో నయా ట్రెండ్.. ఈట్ అండ్ ప్లే రెస్టారెంట్లు
● ఆహ్లాదానికి కే(రా)ఫ్‌లు..'ఫుడ్..కోర్టు'లు

ఒరేయ్.. ఆడుకుంది చాల్లే..
ఇంట్లోకొచ్చి బువ్వ తిందువుగానీ రా..
ఉండమ్మా.. ఇంగాసేపు ఆడుకొని వచ్చా..
ఎప్పుడూ ఉండే అన్నమేగా..
ఒకప్పుడు తల్లీకొడుకుల సంభాషణ ఇది!
రేయ్ సెల్లు అంతంతసేపు చూచ్చే కళ్లు పోతాయ్‌రా.. కొంచేపు ఆడుకో పో..
పోమ్మా.. పిజ్జా ఇప్పిచ్చేనే పోతా..
సరేలే.. 'ఫుడ్..కోర్టు'కు పోదాం రా..
ఇపుడు అమ్మాబిడ్డల ముచ్చట ఇది!!

సాక్షి, కడప డెస్క్ : కాలంతో పాటు మనుషుల ప్రవర్తనలో, ఆలోచనా ధోరణిలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పల్లెలు సైతం కొత్త హంగులద్దుకోవడానికి పరితపిస్తున్న వేళ.. పట్టణాలు ప్రయోగాలతో పరుగులు తీస్తున్నాయి. ఇదివరకు కాసింత తీరిక దొరికినప్పుడల్లా ఆడుకునేందుకు.. మనసారా నాలుగు మాటలు మాట్లాడేందుకు వీలుగా చోటుండేది. ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. దీంతో మనసులకు మాటలు, శరీరానికి వ్యాయామం అన్నదే లేకుండా పోయాయి.

**సృజనాత్మక ఆలోచనల ఫలితం..**

ప్రస్తుతం డబ్బు సంపాదించడమే ఏకైక లక్ష్యంగా మనిషి ఉరుకులు పరుగుల జీవితం గడుపుతున్నాడు. ఈ క్రమంలో తిండికి, వ్యాయామానికి పూర్తిగా దూరమయ్యాడు. ఫలితంగా ఎన్నో అనర్థాలు దేహాన్ని చుట్టుముడుతున్నాయి. ఈ పరిణామాన్ని సైతం కొందరు వ్యాపారమార్గంగా మలిచేందుకు తమ ఆలోచనలకు పదును పెట్టారు. సృజనాత్మకతతో అవకాశాన్ని సృష్టించుకున్నారు. ఈ నేపథ్యంలోనే 'ఈట్ అండ్ ప్లే' రెస్టారెంట్లు పుట్టుకొచ్చాయి. కాలానుగుణంగా అందరూ కోరుకునే రకరకాల రుచులను అందించేందుకు కేఫ్‌లు.. మనసుకు ఆహ్లాదాన్ని, దేహానికి కాసింత వ్యాయామం కోసం క్రికెట్, షటిల్ తదితరాలు ఆడుకునేందుకు వీలుగా కోర్టులు ఏర్పాటయ్యాయి. అద్భుతమైన ఇంటీరియర్ డిజైన్లు..అవుట్‌డోర్, ఇన్‌డోర్ సిట్టింగ్‌లతో ఇవి అందరి మదినీ దోచేస్తున్నాయి. మరికొందరు కేఫ్‌లను పెట్టకపోయినా, వాటికి దగ్గరగా చిన్నపాటి ఆట మైదానాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవలి కాలంలో వైఎస్సార్, అన్నమయ్య జిల్లా కేంద్రాలతో పాటు ఓ మోస్తరు పట్టణాల్లో ఇలాంటి 'ఫుడ్..కోర్టు'లు విరివిగా వెలుస్తున్నాయి.

**అందరినీ ఆకట్టుకునేలా..**

విశాలమైన స్థలంలో ఒక వైపు పార్కింగ్.. మరోవైపు పిల్లలు ఆడుకునేందుకు వీలుగా పచ్చికతో కూడిన మైదానం (నెట్/కోర్టు).. ఒక వారగా పైన, కింద ఫ్లోర్‌లలో తినడానికి వీలుగా వివిధ రకాల రుచుల సమ్మేళనంతో కూడిన కేఫ్‌లు.. ఇవన్నీ ఒకే ప్రాంగణంలో ఉంటున్నాయి. వెజ్, నాన్ వెజ్ వెరైటీలతో పాటు సౌత్, నార్త్, చైనీస్, అరేబియన్ రుచులన్నీ అందుబాటులో ఉంచుతున్నారు. ఐస్ క్రీమ్‌లు, చాక్‌లెట్లు, చాట్స్, బేక్స్ తదితర స్టాళ్లు కూడా ఉన్నాయి. దీంతో కుటుంబాలు ఇలాంటి ఫుడ్‌కోర్టులకు క్యూ కడుతున్నాయి. మరీ ముఖ్యంగా యువత వీటిని తమ కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకుంటోంది. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్న చందంగా కావలసినంత సేపు అక్కడే ఆడుకోవడం(గంటకింత రేటు చొప్పున చెల్లించాలి).. అలసిపోయాక నచ్చినవి ఆర్డరిచ్చుకుని తినడం లేదా వీలైతే ముందే తినడం, తర్వాత ఆడుకోవడం.. ఓ అలవాటుగా మార్చుకుంటున్నారు. వారాంతపు దినాలు, పండుగలు, సెలవు రోజుల్లో ఈ కేఫ్/రెస్టారెంట్/కోర్టులు కిక్కిరిసిపోతున్నాయి. పుట్టినరోజులు, వార్షికోత్సవాల లాంటి వేడుకలకు కూడా ఇవి వేదికలవుతున్నాయి.

**వ్యాధి, వాదులకు దూరంగా..**

రాయలసీమలో 'యాల పొద్దుకు తింటే వ్యాధి లేదు. ఒదిగి తిల్లాడితే వాదు లేదు' అని ఒక సామెత ఉంది. వేళకు భోజనం చేస్తే రోగం రాదు.. చికాకు తెప్పించేవారి నుంచి తప్పించుకు తిరిగితే వాదన ఉండదని అర్థం. వ్యాధి, వాదులాటలకు దూరంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని పెద్దల ఉవాచ. దీనికి ఆధునిక రూపంగా 'ఇష్టమొచ్చినట్లు తిను.. చిత్తమొచ్చినట్లు తిల్లాడు' అని కొత్త సామెత పుట్టుకొచ్చింది. జీవనశైలితో పాటు ఆహార విహారాల్లో చోటుచేసుకున్న మార్పులను అంగీకరిస్తూనే.. ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చనేది దీని అర్థం. ఆప్తులతో కలిసి ఆహారం తీసుకుంటే పెరిగే అనుబంధం.. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడుకుంటే కలిగే ఆనందం.. శరీరం, మనసును దృఢపరుస్తాయి. వైద్యులు, మందులకు దూరంగా ఉంచుతాయి.





**వ్యాయామం దొరికినట్లే..**



ఉద్యోగం, కుటుంబ బాధ్యతలతో మనిషి జీవితం ఉరుకుపరుగుల మయమైంది. ఉదయాన్నే లేచి వాకింగ్ చేసే పరిస్థితి కూడా కరువైంది. ప్రస్తుత కాలంలో 'ఈట్ అండ్ ప్లే'లు రావడం ఒకింత మంచిదే. పిల్లలకే కాదు పెద్దోళ్లకు కూడా కాసింత వ్యాయామం లభిస్తుంది. పైగా ఇంట్లో ఆడవాళ్లకూ కాసింత తీరిక దొరికినట్లే. – పీర్ల నవాజ్, కడప

**పిల్లలకు పండుగ**



ఇటీవలే నగరంలోని ఓ ఈట్ అండ్ ప్లే సెంటర్‌కు ఫ్యామిలీతో వెళ్లాం. నిజంగా బాగుంది. పిల్లలు గంటపాటు క్రికెట్ బ్యాట్‌తో పండుగ చేసుకున్నారు. రుచికరమైన ఫుడ్ అక్కడే లభించడంతో సంతోషమేసింది. మంచి నిర్ణయమే ఇది. ధరలే కొంచెం మండుతున్నాయి. – ఆదిత్య, రాజారెడ్డి వీధి, కడప

**రుచులన్నీ ఒకేచోట**



మారుతున్న అభిరుచులకు అనుగుణంగా రెస్టారెంట్‌ను పెట్టాం. జిల్లాలో తొలి ఆల్ ఇన్ వన్ ఫుడ్..కోర్టు మాదే. – వరుణ్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ డ్రైవ్ ఇన్ నిర్వాహకుడు, కడప

**అందరికీ ఆనందం**



రాయచోటిలో తొలిసారి ఆర్టిఫిషియల్ క్రికెట్ మైదానం ఏర్పాటు చేశా. యువకులు, పెద్దలు.. అందరికీ బాగుంటుంది. – సిద్ధు హుస్సేన్, ఆర్‌సీటీ కోర్ట్, రాయచోటి




# నాన్నా..ఏమైంది నీకు!

- నిద్రిస్తున్న సమయంలో కొడుకు, కుమార్తెపై తండ్రి గొడ్డలితో దాడి
- విషమంగా పిల్లల ఆరోగ్య పరిస్థితి
- పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన తండ్రి



తీవ్రంగా గాయపడిన అభితేజారెడ్డి, పావని


ఆత్మహత్య చేసుకున్న నరసింహారెడ్డి

**ప్రొద్దుటూరు క్రైం :** అతనికి మంచి వ్యక్తిగా గ్రామంలో పేరు. తన పని తాను చేసుకొని వెళ్లే మనస్తత్వం. చాలా మృదు స్వభావి కూడా. కుటుంబమన్నా, పిల్లలన్నా అమితమైన ప్రేమ. అయితే అమితంగా ప్రేమించే కన్న తండ్రే కర్కోటకుడిగా మారిన క్షణం అది. మతిస్థిమితం కోల్పోయిన అతను నిద్రపోతున్న పిల్లలపై గొడ్డలితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. తండ్రి చేతిలో అల్లారు ముద్దుగా పెరిగిన పావని నాన్నా..! ఏమైంది నీకు అంటూ ప్రాణభయంతో బాత్రూంలో దాక్కుంది. ఈ హృదయ విదారక సంఘటన ప్రొద్దుటూరు మండలంలోని నక్కలదిన్నె గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నక్కలదిన్నె గ్రామానికి చెందిన బాసిరెడ్డి నరసింహారెడ్డికి (47) భార్య తులశమ్మ, అభితేజరెడ్డి అనే కుమారుడు, పావని అనే కుమార్తె ఉన్నారు. ప్రొద్దుటూరులోని ఒక ప్రవేట్ పాఠశాలలో కుమారుడు 10వ తరగతి, కుమార్తె పావని 9వ తరగతి చదువుకుంటున్నారు. వారికి ఉన్న రెండెకరాల పొలాన్ని బంధువులకే కౌలుకు ఇచ్చారు. నరసింహారెడ్డి పురుగు మందుల కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పని చేస్తూ మానుకున్నాడు. వీరు 10 ఏళ్ల పాటు సమీపంలోని ప్రొద్దుటూరులో నివాసం ఉండేవారు. ఆరు నెలల క్రితం నుంచి తమ స్వగ్రామమైన నక్కలదిన్నెలో ఉంటున్నారు. అతను అప్పుడప్పుడూ మానసిక ఆరోగ్య సమస్యతో బాధ పడేవాడు. ఈ క్రమంలో ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఐదేళ్ల నుంచి ఏ పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఐదు నెలల క్రితం అతనికి పిత్తాశయానికి సంబంధించిన ఆపరేషన్ చేశారు. అప్పటి నుంచి అతను గ్రామంలో ఎవరితోనూ మాట్లాడకుండా మౌనంగా ఉండేవాడు.

**ముందుగా కొడుకుపై దాడి..**

శుక్రవారం రాత్రి నరసింహారెడ్డి భార్యా పిల్లలతో బాగా మాట్లాడాడు. అందరూ కలిసి భోజనం చేసిన తర్వాత కొంత సేపు సరదాగా టీవీ కూడా చూశారు. తులశమ్మకు దగ్గు ఉండటంతో టానిక్ తాగి బెడ్‌రూంలో పడుకుంది. పిల్లలిద్దరూ హాల్‌లోని బెడ్‌పై పడుకోగా, నరసింహారెడ్డి మాత్రం పక్కనే ఉన్న దివాన్‌పై పడుకున్నాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత నరసింహారెడ్డి భార్య పడుకున్న గది తలుపు చిలుకు పెట్టాడు. కొంత సేపటి తర్వాత ఇంట్లో గొడ్డలి తీసుకొని ముందుగా కుమారుడు తలపై బలంగా కొట్టాడు. గొడ్డలి పోట్లకు అతను రక్తపు మడుగులో కుప్పకూలి పోయాడు. తర్వాత పావనిపై కూడా గొడ్డలితో దాడి చేశాడు. నరసింహారెడ్డి అప్పటికే పురుగుల మందు తాగి ఉండటంతో విష ప్రభావం కారణంగా అతని ఒంట్లో సత్తువ తగ్గిపోయింది. దీంతో కుమార్తె తలపై వేసిన గొడ్డలి పోటు జారిపోయింది. వెంటనే తేరుకున్న పావని ఏమైంది నాన్న నీకు.. ఎందుకు ఇలా చేస్తున్నావంటూ భయంతో బాత్రూంలోకి వెళ్లి గడియ పెట్టుకుంది. హాల్‌లోని నుంచి పిల్లల అరుపులు, గొడ్డలి వేటు శబ్దాలు రావడంతో బెడ్‌రూంలో ఉన్న తులశమ్మ గట్టిగా కేకలు వేయసాగింది. తలుపులు తెరవమని ప్రాధేయపడినా అతను పట్టించుకోలేదు. కొంత సేపటి తర్వాత తల్లి సూచన మేరకు బాత్రూంలో ఉన్న పావని పరుగెత్తుకుంటూ వచ్చి వాకిలి తీసింది. వెంటనే బంధువులు, స్థానికులు ఇంట్లోకి ప్రవేశించి తులశమ్మ గది తలుపులు తీశారు. ముగ్గురిని హుటా హుటినా ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే నరసింహారెడ్డి మృతి చెందినట్లు నిర్ధారించారు. అభితేజారెడ్డి, పావనిలను మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. అభితేజారెడ్డి ఆరోగ్య పరిస్థితి మరింత విషమంగా మారడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.

**గ్రామంలో విషాదం**

ఊరంతా సంతోషంతో జరుపుకునే సంక్రాంతి పండుగ రోజు ఈ విషాదం చోటు కోవడం గ్రామస్తులను కంటతడి పెట్టిస్తోంది. తులశమ్మ అమ్మగారి ఊరు బి మఠం మండంలోని ముదిరెడ్డిపల్లె. సంక్రాంతి పండుగకు కుటుంబ సభ్యులందరూ అక్కడికి వెళ్లాలనుకున్నారు. అయితే అంతలోపే ఈ దారుణం జరిగిపోయింది.

**పిల్లలను ప్రేమగా చూసుకునేవాడు..**

నరసింహారెడ్డి పిల్లలిద్దరినీ బాగా చూసుకునేవాడని గ్రామస్తులు చెబుతున్నారు. పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు కొత్తగా స్కూటీ కొన్నాడు. కుమారుడు స్కూటీలో అతి వేగంగా వెళ్తున్నాడని స్థానికులు చెప్పడంతో కొన్ని రోజుల పాటు తనే వారిని బడికి పిలుచుకెళ్లి, మళ్లీ ఇంటికి తీసుకొచ్చేవాడు. ఆపరేషన్ జరిగిన తర్వాత అతను స్కూటీ నడప వద్దని డాక్టర్లు సూచించారు. దీంతో నెలకు రూ. 6 వేలు ఇచ్చేలా ఆటో మాట్లాడుకొని పిల్లలను అందులో స్కూలుకు పంపిస్తున్నాడు. తన భర్త మానసిక స్థితి సరిగా లేక, అనారోగ్యంతో పిల్లలపై దాడి చేసి, తనూ ఆత్మహత్య చేసుకున్నాడని భార్య తులశమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపారు.

# పండుగ పూట విషాదం

**పెళ్లయిన నెలకే రోడ్డుప్రమాదంలో నవ వధువు మృతి**



అనూరాధ మృతదేహం, గాయపడిన చంద్రమౌళి

**చింతకొమ్మదిన్నె/లక్కిరెడ్డిపల్లె :** కడప–రాయచోటి ప్రధాన రహదారిలోని గువ్వల చెరువు ఘాట్ రోడ్డులో శనివారం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొనడంతో అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లె మండలానికి చెందిన అనూరాధ (30) అనే వివాహిత మృతి చెందింది. సీకే దిన్నె ఎస్ఐ బి. అరుణ్ రెడ్డి కథనం మేరకు లక్కిరెడ్డిపల్లె మండలానికి చెందిన చంద్రమౌళికి కడప తిలక్ నగర్ చెందిన అనూరాధకు నెల కిందట వివాహమైంది. సంక్రాంతి పండుగకు నూతన వధూవరులు అత్తారింటికి ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. గువ్వల చెరువు ఘాట్ రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయంవద్ద ఉన్న మలుపులో లారీని ఓవర్‌టేక్ చేసి ముందుకు వెళ్లారు. వెనుకనే వస్తున్న లారీ వారిపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో చంద్రమౌళి, అతని భార్య అనూరాధ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ అనురాధ మృతి చెందింది. చంద్రమౌళిని అత్యవసర చికిత్స నిమిత్తం వేలూరుకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.










# ఆత్మీయులను కలుపుకొంటా..

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి**


ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డికి పూలమాల వేస్తున్న సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి

**ప్రొద్దుటూరు :** నా ఆత్మీయులను హృదయపూర్వకంగా కలుపుకొంటా, పార్టీలోని కలుపు మొక్కలను ఏరివేస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. కొంత కాలంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డికి దూరంగా ఉన్న సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఆయన వర్గీయులు శనివారం ఎమ్మెల్యేను మున్సిపల్ కార్యాలయంలో కలిశారు. ముందుగా ఎమ్మెల్యేకు శివచంద్రారెడ్డి శాలువా కప్పి పూల మాల వేసిన అనంతరం స్వీట్ తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ శివచంద్రారెడ్డి తిరిగి తన వద్దకు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రొద్దుటూరు వైఎస్సార్‌సీపీలో ఎమ్మెల్యే రాచమల్లుకు అసమ్మతి వర్గం ఉందని కొన్ని చానళ్లు చిలవలు పలవలు చేసి రాశాయని ఎమ్మెల్యే తెలిపారు. టీడీపీకి లబ్ధి చేకూర్చేలా ఆ ఛానళ్లు వ్యవహరించాయన్నారు. ప్రస్తుతం శివచంద్రారెడ్డి తనతో కలిసిపోయాడని, ఇప్పుడు వారేం రాస్తారన్నారు. తన ఊపిరి ఉన్నంత వరకు ప్రొద్దుటూరులో టీడీపీ జెండా ఎగరనివ్వమని ఎమ్మెల్యే తెలిపారు. 2024 ఎన్నికల్లో మునుపటి కంటే అత్యధిక మెజారిటీతో తాను విజయం సాధిస్తానని, ఇందుకోసం పార్టీ క్యాడర్ కృషి చేస్తోందన్నారు.

**మరింత మెజారిటీ కోసం కృషి: శివచంద్రారెడ్డి**

2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డికి గత ఎన్నికలకంటే ఎక్కువ మెజారిటీ తెప్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని కొత్తపల్లె సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. కొనిరెడ్డి శివచంద్రారెడ్డితోపాటు ఆయన కుమారుడు కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, ఆయన సోదరుడు కొనిరెడ్డి సుబ్బారెడ్డి ఎమ్మెల్యేను కలిశారు. ఎంపీపీ సాన బోయిన శేఖర్ యాదవ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, పార్టీ నాయకుడు కాకర్ల నాగశేషారెడ్డి, నూరి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, ఇర్ఫాన్ బాషా, పిట్టా బాలాజీ, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి పాల్గొన్నారు.




## హత్యకేసు నిందితుల అరెస్టు

**తొండూరు :** అక్రమ సంబంధమే సహదేవరెడ్డి హత్యకు కారణమని పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం స్థానిక తొండూరు పోలీస్ స్టేషన్‌లో పులివెందుల రూరల్ సీఐ బాలమద్దిలేటి, ఎస్ఐ హనుమంతులతో కలిసి ఊడవగండ్ల హత్య కేసు నిందితులను మీడియా ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన ఊడవగండ్ల గ్రామానికి చెందిన సహదేవరెడ్డిపై పెద్దిరెడ్డి ప్రహ్లాదారెడ్డి, పెద్దిరెడ్డి గంగిరెడ్డి కత్తులతో దాడి చేశారు. సహదేవరెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందాడు. అప్పట్లో మృతుడి కుమార్తె సులోచనదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా శనివారం ఉదయం పోలీసు వాహనాలను చూసి పెద్దిరెడ్డి ప్రహ్లాదారెడ్డి, పెద్దిరెడ్డి గంగిరెడ్డిలు పారిపోతుండగా పులివెందుల రూరల్ సీఐ బాలమద్దిలేటి, ఎస్ఐ, వారిని పట్టుకున్నారు. అనంతరం వారిని విచారించారు. పెద్దిరెడ్డి గంగిరెడ్డి మాట్లాడుతూ నా భార్య భవానితో సహదేవరెడి అక్రమ సంబంధం కలిగి ఉన్నాడనే అనుమానంతో నేను, మా అన్న కొడుకు ప్రహ్లాదారెడ్డి అతన్ని మా ఇంటి వైపుకు రావద్దని..వస్తే చంపుతామని బెదిరంచామన్నారు. అయినా అతను మా ఇంటి సమీపంలోని బాల గంగిరెడ్డి కల్లంలోని అరుగు వద్ద కూర్చొని ఉండటం చూసి కోపంతో వేట కొడవళ్లతో దాడి చేశామని చెప్పాడని డీఎస్పీ తెలిపారు. నిందితులు ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకుని కోర్టుకు పంపినట్లు డీఎస్పీ చెప్పారు.











## క్లుప్తంగా

### రాజ్యాంగ హక్కులను హరించొద్దు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ హక్కులను కాలరాయడం సరికాదని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు చంద్ర, చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ 1ను రద్దు చేయాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయం వద్ద జీఓ పత్రాలను భోగి మంటల్లో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు నీలి శ్రీనివాసరావు, సత్తార్, కెసీ బాదుల్లా, మగ్బూల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధులకు వస్త్రదానం



వృద్ధులకు వస్త్రాలు అందజేస్తున్న మాధవీలత, సాయి వర్షిత

కడప కోటిరెడ్డిసర్కిల్ : భోగి పండుగ సందర్భంగా వృద్ధులకు వస్త్రదానం చేసి వారు కూడా పండుగను వేడుకలా నిర్వహించుకునేలా తమ వంతుగా తోడ్పాటు అందించారు దాతలు. రాజంపేట ఆర్టీసీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ మాధవీలత, ఆమె కుమార్తె సాయి వర్షిత సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం నగర శివార్లలోని బృంద వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు వస్త్రదానం చేశారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు బాల సుబ్బయ్య, మేనేజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

### సౌత్ ఆపరేషన్ ఏఈఈగా బాధ్యతలు స్వీకరించిన రఫీ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఏఈఈ(ఎలక్ట్రికల్) రఫీ

కడప కార్పొరేషన్ : ఏపీఎస్పీడీసీఎల్ కడప సౌత్ ఆపరేషన్ సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఎలక్ట్రికల్)గా వీఎం రఫీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన వైఎస్సార్ జిల్లా ఏపీ పవర్ డిప్లమో ఇంజినీర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు కూడా కావడంతో అసోషియేషన్ సభ్యులు, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు శ్రీధర్‌రెడ్డి, నాగమునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఆదాయపు పన్ను పరిమితి పెంచాలి

కడప ఎడ్యుకేషన్ : దేశంలో పెరిగిన పన్నులు నిత్యావసర సరుకుల ధరలు దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను పరిమితి పెంచాలని ఏపీ సీపీఎస్ ఈఏ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీయపురెడ్డి వెంకట జనార్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండారెడ్డి, ఖాదర్ బాషా ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పన్ను పరిధిని విస్తరించడంతోపాటు సకాలంలో పన్ను చెల్లిస్తున్న ఉద్యోగులకు మరిన్ని రాయితీలను, ప్రోత్సాహకాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

### జూదరుల అరెస్ట్

కడప అర్బన్ : కడప రిమ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివానందపురం వద్ద జూదమాడుతున్న ఆరుగురు వ్యక్తులను సీఐ రామచంద్ర తమ సిబ్బందితో కలిసి శనివారం సాయంత్రం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.10,830 నగదును, పేకముక్కలను సీజ్ చేశారు. ఎస్ఐలు ప్రతాప్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

**రిమ్స్ పీఎస్ పరిధిలో...**

కడప రిమ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చలమారెడ్డిపల్లె క్రాస్ వద్ద జూదమాడుతున్న ఆరుగురిని సీఐ కె.రామచంద్ర ఆధ్వర్యంలో ఎస్ఐలు తమ సిబ్బందితో కలిసి శనివారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.20,660 నగదును, పేకముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం

సింహాద్రిపురం : సింహాద్రిపురంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చొరవతో ఏర్పాటు చేసిన ఆర్టీసీ కార్గో సేవలు, రిజర్వేషన్ కౌంటర్లను మార్కెట్ యార్డు చైర్మన్ వి.రామ్మోహన్‌రెడ్డి ఆర్టీసీ డీఎం ఉమామహేశ్వరరెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింహాద్రిపురంలో పార్శిల్ సర్వీస్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని.. ఈ విషయాన్ని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి ఇక్కడ కార్గో సర్వీస్‌తోపాటు ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లను మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు రాజశేఖరరెడ్డి, గోపాల్‌రెడ్డి, జీఎం రావు, నిర్వాహకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### బహుమతులు ప్రదానం

మైదుకూరు : సంక్రాంతి సందర్భంగా మైదుకూరులో ఈనెల 12 నుంచి స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లో వాలీబాల్ విజేత దువ్వూరు జట్టు, రెండో స్థానంలో దువ్వూరు మండలం నేలటూరు జట్టు నిలిచాయి. వీరికి రూ.10వేలు, రూ.5వేలు నగదుతోపాటు కప్‌లను అందించారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో మైదుకూరుకు చెందిన వెంకీ ఈగల్స్, రెండో స్థానంలో శ్రీరామ్‌నగర్ జట్టు నిలిచాయి. వీరికి రూ.10వేలు, రూ.5వేలు నగదు బహుకరించారు.

# ఇంటింటా సంక్రాంతి..

- 'భోగి' వెలిగింది!
- నగరంలో ఘనంగా ప్రారంభమైన సంబరాలు

కడప కల్చరల్ : పండుగ రానే వచ్చింది....యువతతోపాటు పిల్లలు, నడవలేని వృద్ధులు సైతం శనివారం తెల్లవారకముందే మునిచీకట్లలో చేతికందిన పాత వస్తువులతో భోగి మంటలు వెలిగించారు. చలి తీవ్రత అధికంగా ఉండడంతో మంటలను పెద్దవిగా చేసి చలి నుంచి ఉపశమనం పొందారు. పనిలో పనిగా కొందరుభోగి నిప్పుల పైనే స్నానానికి నీళ్లు కాచుకున్నారు. పిల్లలు నూతన దుస్తులు ధరించి హడావుడిచేశారు. బంధుమిత్రులను కలిసి ఆశీస్సులు పొందారు. మైదానాలతోపాటు ఇళ్లపై కూడా గాలిపటాలు ఎగరేసి ముచ్చట తీర్చుకున్నారు. మరి కొందరు సంప్రదాయంగా పిడికెడు రేగిపండ్లు తెచ్చి భోగి స్నానాలు చేయించారు. సాయంత్రం ఇంటిల్లిపాది సమీపంలోని ఆలయాలకు వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు.

ధనుర్మాసం ముగిసిన సందర్భంగా నగరంలోని పలు వైష్ణవాలయాలలో తిరుప్పావై గీతాలాపన ముగిసింది. ఈ సందర్భంగా కొన్ని ఆలయాలలో శ్రీ గోదాదేవి, శ్రీ రంగనాథుల కల్యాణోత్సవాలు నిర్వహించారు. మరికొన్నిచోట్ల కల్యాణం అనంతరం గ్రామోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్లు జనంతో కిటకిలాడాయి. ముఖ్యంగా నిత్యావసర సరుకుల దుకాణాల్లో భారీ రద్దీ కనిపించింది. ఆదివారం పండుగ కలిసి రావడంతో దుకాణాలు తెరవన్న భావనతో ప్రజలు పెద్ద ఎత్తున నిత్యావసర సరుకులు కొనుగోలు చేశారు. సోమవారం కనుమ సందర్భంగా పిండి వంటలు చేసుకునేందుకు వీలుగా నూనె, తదితర పిండి వంటల సామాగ్రిని తెచ్చి పెట్టుకున్నారు.



గడ్డిబజారు సత్యదేవుని ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా స్వామి, అమ్మవార్లకు విశేష అలంకారం



కార్పొరేషన్ కార్యాలయం ఎదుట భోగి మంటలను ప్రారంభిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

**సంక్రాంతి డిమాండ్**

ఆదివారం సంక్రాంతి పెద్ద పండుగ కావడంతో పలు కుటుంబాలు పెద్దల పేరిట పూజలు నిర్వహించే సంప్రదాయం ఉంది. ఇందుకోసం కొబ్బరికాయలు, విస్తర్లు, పండ్లు, పూలు తదితర వస్తువులను కొనుగోలు చేశారు. పూలు, పండ్ల దుకాణాల వద్ద రద్దీ అధికంగా కనిపించింది.

**శిల్పారామంలో సందడి**

భోగి పండుగను పురస్కరించుకుని కడప నగర శివార్లలోని శిల్పారామంలో సందడి నెలకొంది. స్థానిక సూర్య డ్యాన్స్ అకాడమి చిన్నారులు తమ ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు.

కడప కార్పొరేషన్ : సంక్రాంతి పండుగలో మొదటి రోజైన భోగి పర్వదినం సందర్భంగా కడప నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట భోగి మంటలు ఏర్పాటు చేశారు. ఈ మంటలను కమిషనర్ ఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగను నగర ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలని తెలుపుతూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



కడప పాత బస్టాండు వద్ద పూల కొనుగోళ్లు

**వరదకాలనీలో ఘనంగా సంక్రాంతి పండుగ**

రామాంజనేయపురం పరిధిలోని వరదకాలనీలో శనివారం భోగి పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున భోగి మంటలు వేసి, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కడప వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ నాగేంద్ర ప్రసాద్, జ్యోతి ఓబులయ్య, శ్రీకాంత్‌లు ముగ్గులను పరిశీలించి, చుక్కల ముగ్గులు చక్కగా వేసిన వారిని విజేతలుగా ఎంపిక చేశారు.

**వైఎస్ రాజారెడ్డి స్టేడియంలో కాంపిటీషన్స్**

కడప స్పోర్ట్స్ : క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్ఆర్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో శనివారం సిబ్బందికి ముగ్గుల పోటీలు, ఫన్నీ గేమ్స్ పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాక్రికెట్ సంఘం అధ్యక్షుడు ఎం. భరత్‌రెడ్డి, కార్యదర్శి ఎ. రెడ్డిప్రసాద్, సౌత్‌జోన్ కన్వీనర్ పి. సంజయ్‌కుమార్‌రెడ్డి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి శ్రీనివాస్, విష్ణుమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పోటీల్లో విజేతలుగా నిలిచిన సిబ్బంది



శిల్పారామంలో చిన్నారుల ప్రదర్శనలు



వరదకాలనీలో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న కడప వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ నాగేంద్ర ప్రసాద్ తదితరులు

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక రంగవల్లి

ఏకలవ్య ఫౌండేషన్ విద్యాకమిటీ సలహాదారు గునిశెట్టి శ్రీనివాసులు

కడప ఎడ్యుకేషన్ : సంస్కృతికి ప్రతీక రంగవల్లి అని ఏకలవ్య ఫౌండేషన్ సలహాదారు గునిశెట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కడప నగర సమీపంలోని తారకరామనగర్‌లో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగవల్లి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏకలవ్య ఫౌండేషన్ విద్యాకమిటీ సలహాదారు గునిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ రంగవల్లి కళల్లో పిల్లలు, మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో స్థానిక మహిళలు, విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గుల వేశారు. ఇందులో మొదటి ముగ్గురు విజేతలను ప్రత్యేక బహుమతులను, పాల్గొన్న మిగతా వారికి ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. ఈ ముగ్గుల పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా విద్యా కమిటీ సభ్యులు బాలాజీ, గంగాధర్, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ నాగలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య విద్యా విభాగం సమన్వయకర్త నరేష్‌కుమార్, అక్షయ, విద్యా కేంద్ర బోధకురాలు అఖిల, స్థానికులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతిని అందచేస్తున్న ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు

## అసాంఘిక కార్యకలాపాలపై నిఘా

కడప రిమ్స్ పీ.ఎస్. సీఐ రామచంద్ర

కడప అర్బన్ : సంక్రాంతి పండుగ నేపథ్యంలో సంప్రదాయాల ముసుగులో కోడిపందేలు, జూదం మట్కా పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని రిమ్స్ పీఎస్ సీఐ కె.రామచంద్ర సిబ్బందిని ఆదేశించారు. శనివారం రిమ్స్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఈ విషయమై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. రిమ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయా వార్డుల్లో ఉండే మహిళా పోలీసులు పరిస్థితులను ఎప్పటికపుడు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సంప్రదాయాల పేరిట జూదం నిర్వహించేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో నిరంతరం గస్తీ నిర్వహించాలని, కోడి పందేలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.



కడప రిమ్స్ ఆవరణలో పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న సీఐ రామచంద్ర

## తాగునీటి పైపులైన్‌కు రంధ్రం

భారీ స్థాయిలో లీకవుతున్న నీరు

కడప కార్పొరేషన్ : లింగంపల్లి వాటర్ వర్క్స్ బండి కనుమ నుంచి సెంట్రల్ జైలు మీదుగా కడప నగరానికి సరఫరా అయ్యే తాగునీటి పైపులైన్‌కు జగనన్న కాలనీ సమీపంలో రంధ్రం ఏర్పడింది. దీంతో పెద్ద ఎత్తున నీరు ఫౌంటేన్‌లా చిమ్ముతూ వృథా అవుతోంది. కొన్ని రోజులుగా ఇలా వేల గ్యాలెన్ల నీరు వృథా అవుతున్నా నగరపాలక అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే లీకేజీని అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



పైపులైన్‌కు రంధ్రం ఏర్పడటం వల్ల వేగంగా చిమ్ముతున్న నీరు

## బస్టాండ్లు కిటకిట

కడప కోటిరెడ్డిసర్కిల్: సంక్రాంతిని పురస్కరించుకుని బస్సుల్లో రద్దీ కొనసాగుతోంది. కడప నగరం నుంచి పండక్కు పల్లెలకు పోయేవారితో శనివారం తెల్లవారుజాము కడప ఆర్టీసీ, పాత బస్టాండ్లలో ప్రజల రద్దీ అధికంగా కనిపించింది. ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్లలో అదనపు సిబ్బందిని నియమించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తమ వంతుగా తోడ్పాటు అందేలా చర్యలు చేపట్టారు.



కడప ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల రద్దీ

## సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

- ప్రజలు 'ఎల్‌హెచ్‌ఎంఎస్'ను సద్వినియోగం చేసుకోవాలి
- కడప డీఎస్పీ బి. వెంకట శివారెడ్డి

కడప అర్బన్ : కడప నగరంలోని షాపింగ్ కాంప్లెక్స్, అపార్ట్‌మెంట్ల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కడప డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి తెలియజేశారు. కడప డీఎస్పీ ఆధ్వర్యంలో సబ్ డివిజనల్ క్రైం పార్టీ ఏఎస్ఐ మల్లయ్య, పాకా ప్రసాద్, కానిస్టేబుళ్లు బాషా, సిబ్బంది రెండు రోజులుగా నగరంలోని అన్ని షాపింగ్ మాల్స్, వ్యాపారసంస్థల వద్ద వారు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాల వ్యవస్థ పనితీరును పరిశీలించారు. చాలా ప్రదేశాల్లో , ముఖ్యంగా నేరస్తులు ప్రవేశించడానికి వీలుగా వున్న ప్రదేశాల్లో సీసీ కెమెరాలు లేని విషయాన్ని గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్, 1992 ప్రకారంగా అన్ని పబ్లిక్ స్థలాలలో ప్రజల శ్రేయస్సు, భద్రత దృష్ట్యా నేరాల నివారణ, కనుగొనేందుకు తప్పనిసరిగా వాటి యజమానులు సీసీ కెమెరాలు అమర్చాలనీ, లేకపోతే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.



బి. వెంకట శివారెడ్డి, కడప డిఎస్పీ

**ఎల్‌హెచ్‌ఎంఎస్ విధానంను సద్వినియోగం చేసుకోవాలి**

దొంగతనాలు నిర్మూలించే ఉద్దేశ్యంతో రాష్ట్ర పోలీసుశాఖ ఎల్‌హెచ్‌ఎంఎస్ సిస్టంను ప్రవేశపెట్టిందని... ఈ సదుపాయం పూర్తి ఉచితమనీ, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ కడప డీఎస్పీ బి. వెంకటశివారెడ్డి తెలియజేశారు. ఈ విధానం ఆండ్రాయిడ్ ఫోన్ ఆధారిత అప్లికేషన్, ఈ సదుపాయం పూర్తి ఉచితమన్నారు. ప్రజలు ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లాల్సినపుడు సంబంధిత పోలీసులకు సమాచారం ఇస్తే పోలీసువారు ఇంటికి వచ్చి సీసీ కెమెరా ఉచితంగా అమర్చుతారన్నారు. ఎవరైనా అనుమానితులు, దొంగలు ఇంటిలోనికి ప్రవేశించినపుడు వెంటనే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో అలారం మోగుతుందన్నారు. సంక్రాంతి పండుగకు తమ స్వస్థలాలకు వెళ్లేవారు తమ ఇంట్లో తప్పనిసరిగా ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) కెమెరాలను పెట్టుకోవాలని విలువైన బంగారు ఆభరణాలు, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు.

## బాధితుడికి పరామర్శ

పులివెందుల టౌన్ : పులివెందుల తాలుకా గౌడ సంఘ అధ్యక్షుడు శేషయ్య గౌడ్‌ను వైఎస్సార్‌సీపీ తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో శేషయ్య గౌడ్‌కు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ మధురెడ్డి.. శేషయ్య గౌడ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, గౌడ్ సంఘ జిల్లా అధ్యక్షుడు రవిశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కిడ్నీ బాధితురాలికి సాయం**

ముద్దనూరు : కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న హరిత అనే మహిళకు డాక్టర్ చింతా ప్రదీప్‌కుమార్‌రెడ్డి రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ముద్దనూరు మండలం రాజులగురువాయిపల్లె గ్రామానికి చెందిన యన్ఆర్ఐ, వైఎస్సార్‌సీపీ యన్ఆర్ఐ విభాగానికి చెందిన డాక్టర్ ప్రదీప్‌కుమార్ రెడ్డి.. జమ్మలమడుగు పట్టణంలో నివసిస్తున్న హరితకు అందజేశారు.

## పదోన్నతులు ఇవ్వకుండా సర్దుబాటు చేయడం సరికాదు

ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

కడప ఎడ్యుకేషన్ : సెకండరీ గ్రేడ్ టీచర్స్‌కు పదోన్నతులు కల్పించకుండా నామమాత్రపు అలవెన్స్‌తో ఉన్నత పాఠశాలల్లో సర్దుబాటు చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అన్యాయం అని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత పాఠశాలల్లో విలీన ప్రక్రియ తర్వాత సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉందన్నారు. దశాబ్దాలుగా ఒక్క పదోన్నతి లేక వేలాది మంది ఉపాధ్యాయులు అసంతృప్తిలో విధులు నిర్వహిస్తున్నారని మరెందరో భాషా పండితులు డీఈఓ పూల్‌లో ఉన్నారని వేదనను వ్యక్తం చేశారు. నిజంగా ఉపాధ్యాయులకు న్యాయం చేయాలనే ఉద్దేశం ఉంటే ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు.

## పదోన్నతులపై వార్షిక చార్ట్ విడుదల చేయాలి

ఏపీటీఎఫ్ డిమాండ్

కడప ఎడ్యుకేషన్: ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు, పదోన్నతులు, నియామకాలపై ప్రభుత్వం వార్షిక చార్ట్ విడుదల చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీవీ ప్రసాద్ కోరారు. శనివారం కడపలోని ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు,పదోన్నతుల కార్యక్రమంలో గందరగోళానికి గురిచేస్తున్న ఉత్తర్వు 117ను ఇప్పటికైనా రద్దు చేయాలని పాత రేషనలైజేషన్ ఉత్తర్వుల ప్రకారం బదిలీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఈశ్వర్‌చంద్ర, జిల్లా కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, బీఎస్ ప్రసాద్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో ఆనందం నింపాలి

రాజంపేట రూరల్: పేదల జీవితాల్లో ఆనందం నింపాలనే లక్ష్యంతో ఎన్ఆర్ఐ కేకే రెడ్డి తన గ్రామంలో వంద కుటుంబాల వారికి దుస్తులు పంపిణీ చేయడం హర్షణీయమని వైఎస్సార్‌సీపీ నాయకులు గాలివీటి విజయకుమార్‌రెడ్డి(మదన్‌రెడ్డి), వీరబల్లి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, లయన్స్‌క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మానస కె.చిన్నపరెడ్డి ప్రశంసించారు. రాజంపేట మండలం పెద్దకారంపల్లెలో శనివారం కేకేరెడ్డి గ్రామంలోని పురుషులు, మహిళలు, పిల్లలకు ఇంటిల్లిపాదికి దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అతి పెద్ద పండుగ సంక్రాంతిని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలనే సదుద్దేశంతో ప్రతి సంవత్సరం దుస్తులు పంపిణీ చేయడం గొప్ప సేవా కార్యక్రమమని కొనియాడారు.



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న కేకే రెడ్డి, విజయకుమార్ రెడ్డి, మానస చిన్నపరెడ్డి





## కనుల పండువగా గోదాదేవి కల్యాణం

వల్లూరు : పవిత్ర పుణ్య క్షేత్రమైన పుష్పగిరిలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో భోగి పండుగను పురస్కరించుకుని శనివారం శ్రీ గోదాదేవి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. శ్రీ మహా విష్ణువు అంశయైన శ్రీ చెన్నకేశవస్వామికి, శ్రీమహాలక్ష్మి అంశయైన గోదాదేవికి ఆలయ ప్రధాన అర్చకులు అఖిల్ దీక్షితులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

**శ్రీరంగనాథస్వామి ఆలయంలో..**

పులివెందుల టౌన్ : పులివెందులలోని అతి పురాతన ఆలయమైన శ్రీరంగనాథస్వామి ఆలయంలో శ్రీవిష్ణు, గోదాదేవిల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అర్చకులు కృష్ణరాజేష్ శర్మ అధ్యాపకుడు వెంకట్రామిరెడ్డి, ఉమామహేశ్వరి దంపతులు పాల్గొన్నారు.

వేంపల్లె : వేంపల్లె మెయిన్ బజార్‌లో ఉన్న శ్రీలక్ష్మీవృషభాచలేశ్వరస్వామి దేవస్థానం అనుసంధానమైన ఆంజనేయస్వామి ఆలయం, నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాలలో.. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీవృషభాచలేశ్వస్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ ఈఓ శ్రీధర్, పాలక మండలి చైర్మన్ కె.వెంకటేష్, సభ్యులు బాలాజి, శ్రీనివాసులు, అరవింద్, రాధమ్మ పాల్గొన్నారు.





## నేడు ఇంగ్లండ్‌తో భారత్ పోరు

సొంతగడ్డపై జరుగుతున్న పురుషుల ప్రపంచకప్ హాకీ టోర్నీలో పూల్ 'డి'లో భాగంగా నేడు ఇంగ్లండ్‌తో భారత్ తలపడుతుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వంలోని టీమిండియా తొలి మ్యాచ్‌లో స్పెయిన్‌పై 2–0తో విజయం సాధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఇంగ్లండ్ తమ తొలి మ్యాచ్‌లో 5–0తో వేల్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో భారత్‌కు గట్టిపోటీ ఎదురయ్యే అవకాశముంది. రాత్రి 7 గంటలకు మొదలయ్యే ఈ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

## వన్డే ప్రపంచకప్ టోర్నీకి పంత్ దూరం!



కారు ప్రమాదానికి గురైన భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ సాధారణ స్థితికి రావడానికే కనీసం ఆరు నెలల సమయం పడుతుందని వైద్యులు తెలిపారు. ఆ తర్వాతే ఫిట్‌నెస్, ఆట గురించి ఆలోచించగలిగేది! ఈ నేపథ్యంలో పంత్ స్వదేశంలో అక్టోబర్–నవంబర్‌లలో జరిగే వన్డే ప్రపంచకప్ టోర్నీతోపాటు 2023 మొత్తం సీజన్‌కు దూరమయ్యే చాన్స్ ఉంది. పంత్ కుడి మోకాలిలో మూడు లిగ్మెంట్‌లు బాగా దెబ్బ తినగా...రెండింటిని శస్త్ర చికిత్సతో చక్కదిద్దారు.

# మెరిసిన శ్వేత, షఫాలీ వర్మ


శ్వేత


షఫాలీ

- అండర్–19 ప్రపంచకప్ టి20 టోర్నీలో భారత్ శుభారంభం
- తొలి మ్యాచ్‌లో 7 వికెట్లతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం

**బెనోని:** తొలి అండర్–19 టి20 ప్రపంచకప్‌ను భారత మహిళల జట్టు ఘన విజయంతో మొదలు పెట్టింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా అండర్–19 మహిళల టీమ్‌ను చిత్తు చేసింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేయగా... భారత్ 16.3 ఓవర్లలో 3 వికెట్లకు 170 పరుగులు చేసింది. షబ్నమ్ వేసిన తొలి ఓవర్లోనే 3 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి వాన్ రెన్స్‌బర్గ్ (23) సఫారీ జట్టుకు శుభారంభం అందించగా, సోనమ్ వేసిన తర్వాతి రెండు ఓవర్లలో కలిపి సిమోన్ లోరెన్స్ (44 బంతుల్లో 61; 9 ఫోర్లు, 1 సిక్స్) 4 ఫోర్లు, సిక్స్ బాదింది. అయితే ఆ తర్వాత ప్రత్యర్థిని భారత బౌలర్లు కట్టడి చేయడంలో సఫలం కాగా, మ్యాడిసన్ ల్యాండ్స్‌మన్ (17 బంతుల్లో 32; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించింది. ఛేదనలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' శ్వేత సెహ్రావత్ (57 బంతుల్లో 92 నాటౌట్; 20 ఫోర్లు), కెప్టెన్ షఫాలీ వర్మ (16 బంతుల్లో 45; 9 ఫోర్లు, 1 సిక్స్) చెలరేగిపోయారు. నిని వేసిన ఓవర్లో షఫాలీ వరుసగా 4, 4, 4, 4, 4, 6తో ఆధిపత్యం ప్రదర్శించింది. మరోవైపు శ్వేత తన దూకుడును తగ్గించకుండా దూసుకుపోయింది. గొంగడి త్రిష (15) తొందరగానే వెనుదిరిగినా... శ్వేత చివరి వరకు నిలబడటంతో భారత్‌కు గెలుపు సులువైంది. ఓపెనర్ శ్వేత 7 ఓవర్లలో కనీసం రెండు ఫోర్ల చొప్పున కొట్టడం విశేషం. ఇతర మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్ ఏడు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై, యూఏఈ ఆరు వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై, శ్రీలంక ఏడు వికెట్ల తేడాతో అమెరికాపై గెలిచాయి.

# క్లీన్‌స్వీప్ లక్ష్యంగా...

- మూడో వన్డే బరిలో భారత్
- నేడు శ్రీలంకతో చివరి పోరు
- మధ్యాహ్నం గం.1:30 నుంచి స్టార్ స్పోర్ట్స్–1లో ప్రత్యక్ష ప్రసారం



**తిరువనంతపురం:** భారత్, శ్రీలంక మధ్య టి20 సిరీస్‌లోనైనా ఫలితం చివరి మ్యాచ్ వరకు ఆగాల్సి వచ్చింది. ఇప్పుడు వన్డే సిరీస్‌లో మాత్రం రెండో మ్యాచ్‌కే ఫలితం తేలిపోయింది. టీమిండియా 2–0తో సిరీస్ గెలుచుకోగా, చివరి పోరుకు ప్రాధాన్యత తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో నేడు జరిగే మూడో వన్డేలో భారత్, శ్రీలంక తలపడనున్నాయి. మరో విజయంతో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భారత్ భావిస్తుండగా, టి20ల తరహాలో కనీసం ఒక విజయంతోనైనా ముగించి పరువు నిలబెట్టుకోవాలని లంక కోరుకుంటోంది.

**మార్పు ఉంటుందా...**

'అవసరమైతే తర్వాతి మ్యాచ్‌లో మార్పులు చేస్తాం'... రెండో వన్డే ముగిసిన తర్వాత భారత కెప్టెన్ రోహిత్ శర్మ చేసిన వ్యాఖ్య ఇది. సిరీస్ ఇప్పటికే చేతికందడంతో స్వల్ప మార్పులతో రిజర్వ్ ఆటగాళ్లను పరీక్షించాలనేది ఆలోచన. గత రెండు మ్యాచ్‌లలోనూ అవకాశం దక్కకుండా అర్ష్‌దీప్, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్ బెంచీపై వేచి చూస్తున్నారు. వీరిలో ఎవరిని ఆడిస్తారనేది చూడాలి. ముగ్గురికీ అవకాశం ఇవ్వాలనుకుంటే ఉమ్రాన్, రాహుల్, అక్షర్‌లను పక్కన పెట్టవచ్చు. మరోవైపు భుజం నొప్పితో గత మ్యాచ్‌కు దూరమైన చహల్ పూర్తిగా కోలుకున్నాడు. అతడిని ఆడిస్తారా లేక రెండో వన్డే 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కుల్దీప్ యాదవ్‌ను కొనసాగిస్తారా అనేది ఆసక్తికరం. ఇతరత్రా భారత జట్టుకు ఎలాంటి సమస్యలు లేవు. అటు బ్యాటర్లు, ఇటు బౌలర్లంతా ఫామ్‌లో ఉన్నారు. కాబట్టి ప్రధాన బృందంలో మార్పులు చేయాల్సిన అవసరం లేదు. వీరంతా తమ స్థాయికి తగినట్లు ఆడితే నిలువరించడం లంకకు చాలా కష్టమవుతుంది.

**నిసాంక పునరాగమనం...**

గత మ్యాచ్‌లో భారత బ్యాటింగ్‌ను కాస్త ఇబ్బంది పెట్టి మ్యాచ్‌ను హోరాహోరీగా మార్చగలిగినా... శ్రీలంక అసలు సమస్య బ్యాటింగ్‌లోనే ఉంది. ఆశించిన స్థాయిలో కీలక ఆటగాళ్లు ప్రదర్శన ఇవ్వకపోవడంతో పేలవ స్కోరుకే పరిమితమైన జట్టు ఏమీ చేయలేకపోయింది. అందరికంటే సీనియర్ కుశాల్ మెండిస్ మరింత బాధ్యతాయుతంగా ఆడి భారీ స్కోరు చేయాల్సి ఉంది. గాయంతో రెండో వన్డేకు దూరమైన నిసాంక తిరిగి జట్టులోకి వస్తున్నాడు. అతని స్థానంలో ఆడిన నువనిదు ఫెర్నాండో అరంగేట్ర మ్యాచ్‌లోనే అర్ధసెంచరీ సాధించడంతో పక్కన పెట్టలేని పరిస్థితి. దాంతో అసలంకను తప్పించవచ్చు. బౌలింగ్‌లో అంతంత మాత్రంగానే ఉన్న లంక భారత బ్యాటింగ్‌ను ఎంత వరకు నిలువరించగలదో చూడాలి.

# సాకేత్ జోడీకి టైటిల్


విన్నర్స్ ట్రోఫీలతో యూకీ బాంబ్రీ, సాకేత్ మైనేని

**నొంతాబురి (థాయ్‌లాండ్):** గత ఏడాది ఏకంగా ఆరు ఏటీపీ చాలెంజర్ డబుల్స్ టైటిల్స్ సాధించి అదరగొట్టిన సాకేత్ మైనేని–యూకీ బాంబ్రీ (భారత్) జోడీ కొత్త ఏడాదిలో ఆడిన రెండో టోర్నీలోనే టైటిల్ సొంతం చేసుకుంది. శనివారం ముగిసిన బ్యాంకాక్ ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టోర్నీలో ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ సాకేత్ ఢిల్లీకి చెందిన తన సహచరుడు యూకీ బాంబ్రీతో కలిసి విజేతగా నిలిచాడు. గంటా 50 నిమిషాలపాటు హోరాహోరీగా సాగిన ఫైనల్లో టాప్ సీడ్ సాకేత్–యూకీ జోడీ 2–6, 7–6 (9/7), 14–12తో 'సూపర్ టైబ్రేక్'లో క్రిస్టోఫర్ రుంగ్‌కాట్ (ఇండోనేసియా)–అకీరా సాంటిలాన్ (ఆస్ట్రేలియా) ద్వయంపై గెలిచింది. చాంపియన్‌గా నిలిచిన సాకేత్–యూకీ జోడీకి 4,645 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 3 లక్షల 77 వేలు)తోపాటు 75 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. తాజా టైటిల్‌తో ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో సాకేత్ తొమ్మిది స్థానాలు ఎగబాకి కెరీర్ బెస్ట్ 74వ ర్యాంక్‌కు, యూకీ ఐదు స్థానాలు పురోగతి సాధించి 90వ ర్యాంక్‌కు చేరుకుంటారు. తదుపరి సాకేత్–యూకీ జోడీ సోమవారం మొదలయ్యే ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో బరిలోకి దిగనుంది.

# జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు



**సాక్షి, హైదరాబాద్:** భారత ఆర్చరీ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్‌లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు నెలకొల్పింది. కోల్‌కతాలో రెండు రోజులపాటు జరిగిన మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ట్రయల్స్‌లో విజయవాడకు చెందిన 26 ఏళ్ల జ్యోతి సురేఖ డబుల్ 50 మీటర్ల రౌండ్‌లో 1440 పాయింట్లకుగాను 1418 పాయింట్లు సాధించింది. తొలి రోజు 72 బాణాలు, రెండో రోజు మరో 72 బాణాలు ఉపయోగించారు. ఈ క్రమంలో గత ఏడాది ఆగస్టులో బ్రిటన్ ఆర్చర్ ఎల్లా గిబ్సన్ 1417 పాయింట్లతో నెలకొల్పిన ప్రపంచ రికార్డును జ్యోతి సురేఖ బద్దలు కొట్టింది. 24 మంది ఆర్చర్లు పాల్గొన్న సెలెక్షన్ ట్రయల్స్‌లో జ్యోతి సురేఖ టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ఈ ట్రయల్స్ ద్వారా ఈ ఏడాది ప్రపంచకప్ టోర్నీలలో, ప్రపంచ చాంపియన్‌షిప్‌లో, ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత జట్లను ఎంపిక చేస్తారు.

# సాత్విక్–చిరాగ్ జోడీ ఓటమి



**కౌలాలంపూర్:** మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–1000 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి (భారత్) జోడీ పోరాటం ముగిసింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో ప్రపంచ ఐదో ర్యాంక్ జోడీ సాత్విక్–చిరాగ్ 16–21, 21–11, 15–21తో ప్రపంచ 17వ ర్యాంక్ ద్వయం లియాంగ్ వె కెంగ్–వాంగ్ చాంగ్ (చైనా) చేతిలో ఓడిపోయింది. సెమీఫైనల్లో ఓడిన సాత్విక్–చిరాగ్ జోడీకి 17,500 డాలర్ల (రూ. 14 లక్షల 22 వేలు) ప్రైజ్‌మనీతో పాటు 8,400 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# నాదల్, జొకోవిచ్‌లపైనే దృష్టి

రేపటి నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ • ఉదయం గం. 5 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం





**మెల్‌బోర్న్:** కెరీర్‌లో 23వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించాలనే లక్ష్యంతో రాఫెల్ నాదల్ (స్పెయిన్)... అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా నాదల్ పేరిట ఉన్న రికార్డును సమం చేయాలనే పట్టుదలతో నొవాక్ జొకోవిచ్... రేపటి నుంచి మొదలయ్యే టెన్నిస్ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో బరిలోకి దిగనున్నారు. ప్రపంచ రెండో ర్యాంకర్ నాదల్ డిఫెండింగ్ చాంపియన్ హోదాలో సోమవారం జరిగే పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో బ్రిటన్‌కు చెందిన 40వ ర్యాంకర్ జాక్ డ్రేపర్‌తో ఆడనున్నాడు. మంగళవారం జరిగే తొలి రౌండ్‌లో ప్రపంచ 75వ ర్యాంకర్ రొబెర్టో బేనా (స్పెయిన్)తో జొకోవిచ్ తలపడతాడు. జొకోవిచ్ 21 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గగా అందులో 9 ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్స్ ఉండటం విశేషం. ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో ఉన్న జొకోవిచ్ ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలిస్తే మళ్లీ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌ను సొంతం చేసుకుంటాడు. నాదల్, జొకోవిచ్ కాకుండా ఏడో సీడ్ మెద్వెదేవ్ (రష్యా), రెండో సీడ్ కాస్పర్ రూడ్ (నార్వే), మూడో సీడ్ సిట్సిపాస్ (గ్రీస్) టైటిల్ ఫేవరెట్స్‌గా బరిలోకి దిగనున్నారు.

# బెల్జియం భారీ విజయం



**భువనేశ్వర్:** పురుషుల ప్రపంచకప్ హాకీ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ బెల్జియం జట్టు భారీ విజయంతో బోణీ కొట్టింది. పూల్ 'బి'లో భాగంగా దక్షిణ కొరియాతో శనివారం జరిగిన మ్యాచ్‌లో బెల్జియం 5–0తో గెలుపొందింది. బెల్జియం తరఫున హెండ్రిక్స్ (31వ ని.లో), కొసిన్స్ (43వ ని.లో), ఫ్లోరెంట్ (50వ ని.లో), సెబాస్టియన్ డాకియర్ (52వ ని.లో), ఆర్థర్ స్లూవెర్ (58వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. ఇతర మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్ 3–1తో చిలీపై, నెదర్లాండ్స్ 4–0తో మలేసియాపై, జర్మనీ 3–0తో జపాన్‌పై విజయం సాధించాయి.

## సినిమా

''ఓ హిట్ సినిమాను అందించడం కంటే నిర్మాతల బడ్జెట్‌లో సినిమాను తీయగలగడాన్ని దర్శకుల తొలి విజయంగా భావించాలి. 'వాల్తేరు వీరయ్య'ను దర్శకుడు బాబీ పక్కా ప్లానింగ్‌తో తీశాడు. ఔత్సాహిక దర్శకులకు ఈ సినిమా ఓ కేస్ స్టడీలా ఉపయోగపడుతుంది'' అని చిరంజీవి అన్నారు. చిరంజీవి హీరోగా, రవితేజ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. కొల్లి బాబీ (కే.ఎస్. రవీంద్ర) దర్శకత్వంలో నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 13న రిలీజైంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన మెగా మాస్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్‌లో చిరంజీవి మాట్లాడుతూ– ''వాల్తేరు వీరయ్య' విజయం ఈ సినిమాకు పని చేసిన కార్మికులందరిదీ. రవితేజను నా తమ్ముడిలా భావిస్తాను. అందుకే తనతో యాక్ట్ చేసేప్పుడు గ్లిజరిన్ లేకపోయినా నాకు కన్నీళ్లు వస్తాయి'' అని అన్నారు. ''ఇంతకు ముందు అన్నయ్య చిరంజీవితో రెండు సినిమాలు చేశాను. ఇప్పుడు చేసిన 'వాల్తేరు వీరయ్య' చిత్రం స్పెషల్'' అన్నారు రవితేజ. ''చిరంజీవిగారు ఇచ్చిన ఫ్రీడమ్, నాపై ఉంచిన నమ్మకమే 'వాల్తేరు వీరయ్య' బాగా రావడానికి దోహదపడింది'' అన్నారు బాబీ. ''వాల్తేరు వీరయ్య'తో పెద్ద బ్లాక్‌బస్టర్ కొట్టాం. సినిమా టిక్కెట్ ధరల విషయంలో వెసులుబాటు కల్పించిన ఏపీ ప్రభుత్వానికి, ప్రీమియర్ షోస్‌కి సహకరించిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు'' అన్నారు నిర్మాతలు నవీన్, రవి. కాగా 'ఆర్ఆర్ఆర్'లోని 'నాటు నాటు..' పాటకు 'బెస్ట్ ఒరిజినల్ స్కోర్' విభాగంలో అవార్డు వచ్చిన సందర్భంగా పాట రచయిత చంద్రబోస్‌ని సత్కరించారు.

# ఈ విజయం అందరిదీ

\- చిరంజీవి


● నవీన్, బాబీ, చిరంజీవి, చంద్రబోస్, రవితేజ, దేవిశ్రీ ప్రసాద్, రవిశంకర్

# మంచి చేస్తే మంచే జరుగుతుంది

\- హన్సిక

**పెళ్లయ్యాక వచ్చిన తొలి పండగ సంక్రాంతి సంబరాల్లో ఉన్న హన్సిక తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 4న వ్యాపారవేత్త సోహైల్ కతూరియాతో హన్సిక వివాహం జరిగింది. పెళ్లి తర్వాత షూటింగ్స్‌కి కాస్త బ్రేక్ ఇచ్చారామె. ఇక సంక్రాంతి సంబరాల గురించి హన్సిక ఈ విధంగా చెప్పారు.**

సంక్రాంతి మనందరికీ పెద్ద పండగ. మాకు నార్త్‌లో అయితే 13 నుంచి 16వ తేదీ వరకూ పండగ చేసుకుంటాం. శుక్రవారం లోరీ (భోగి పండగ) జరుపుకున్నాం. లోరీ అంటే మాకు నువ్వుల లడ్డు తప్పనిసరి. హల్వా కూడా చేస్తాం. మా అత్త గారింట్లో సంప్రదాయాలు బాగా పాటిస్తారు. కోడలు హల్వా చేయడం ఆనవాయితీ. సో.. లోరీకి నేనే హల్వా తయారు చేశాను. ఇంకా వేరుశెనగ పప్పుతో బర్ఫీ చేస్తాం. లోరీ మంటలో మరమరాలు, పేలాలు వంటివన్నీ వేస్తాం. అగ్నికి చెడు ఆహుతైపోవాలని, రానున్న రోజులన్నీ బాగుండాలని కోరుకుంటూ, మంట చుట్టూ తిరుగుతాం.

**పుట్టిల్లు.. అత్తిల్లు ఒకేచోటే...**

సంక్రాంతి సందర్భంగా మా అత్తగారు మా పుట్టింటివాళ్లని ఆహ్వానించారు. లోరీ రోజు మా అమ్మవాళ్లు వచ్చారు. పండగ పనులకు అమ్మ సాయం చేశారు. ఆ రోజంతా ఉండి, ఎంజాయ్ చేసి వెళ్లారు. పుట్టిల్లు, అత్తిల్లు ఒకేచోట.. అంటే ముంబైలోనే కావడం ఆనందంగా ఉంది. ఎప్పుడు అనుకుంటే అప్పుడు, ఇలా పండగలప్పుడు కలుసుకునే వీలుంటుంది.


● హన్సిక, సోహైల్

**గ్రాండ్‌గా పండగ**

లోరీని ఘనంగా జరిపినట్లే మిగతా మూడురోజుల పండగను కూడా గ్రాండ్‌గా ప్లాన్ చేశాం. నిష్ఠగా పూజలు చేయడం, పిండి వంటలు చేయడం.. అన్నింటినీ చాలా జాగ్రత్తగా చేస్తున్నాం. ఇక పండగ అంటే ఇతరులను కూడా సంతోషపెట్టాలన్నది నా అభిప్రాయం. నా చిన్నప్పుడే మా అమ్మగారు నాకీ విషయం చెప్పి, ఇతరులకు సహాయపడేలా చేస్తుంటారు.


● తల్లి, సోదరుడితో...

**పిల్లలకు కొత్త బట్టలు కొన్నాం**


'మనం మంచి చేస్తే మనకు మంచి జరుగుతుంది' అని మా అమ్మ అంటుంటారు. అందుకే టీనేజ్‌లో నేను హీరోయిన్ అయ్యాక కొంతమంది పిల్లలను దత్తత తీసుకునేలా చేశారు. ఇప్పుడు మేం మొత్తం 31 మంది పిల్లల ఆలనా పాలనా చూస్తున్నాం. సంక్రాంతి సందర్భంగా పిల్లలందరికీ కొత్త బట్టలు కొన్నాం. స్వీట్లు పంచి పెట్టాం. పిల్లల ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఆ ఆనందం తాలూకు ఆశీర్వాదాలు మనకు అందుతాయి. ఆ దేవుడి ఆశీర్వాదం ఉండటంవల్లే నా జీవితం సాఫీగా సాగిపోతోంది.


● అత్తింటివారితో హన్సిక

**ఈ 20 నుంచి ఫుల్ బిజీ**

పెళ్లయ్యాక ప్రొఫెషనల్ లైఫ్‌కి కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చాను. ఈ మధ్యే యాడ్ షూట్స్‌లో పాల్గొన్నాను. ఇక ఈ నెల 20న నుంచి గ్యాప్ లేకుండా షూటింగ్ చేయబోతున్నాను. దాదాపు ఏడు సినిమాలు కమిట్ అయ్యాను. రెండు వెబ్ సిరీస్‌లు ఉన్నాయి. వీటితో బిజీ అయిపోతాను కాబట్టి ఈ పండగను వీలైనంత ప్రశాంతంగా జరుపుకుంటున్నాను. మరోవైపు మా ఆయన కూడా తన బిజినెస్ పనులతో బిజీ అయిపోతారు. ప్రొఫెషనల్, పర్సనల్ లైఫ్‌ని జాగ్రత్తగా బ్యాలెన్స్ చేసుకోవాలని ఇద్దరం మాట్లాడుకున్నాం. మరోసారి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఆ దేవుడి దయ వల్ల అందరి జీవితాలూ బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ


● మారేష్ శివన్, సాయి సుధాకర్, రాఘవేంద్ర రావు

దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'అలా.. నిన్ను చేరి'. మారేష్ శివన్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ, కొమ్మాలపాటి సాయిసుధాకర్ నిర్మిస్తున్న చిత్రం ఇది. సంక్రాంతి సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను దర్శకుడు రాఘవేంద్ర రావు విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ''హీరో దినేష్ తేజ్ రెండు గెటప్స్‌లో కనిపిస్తారు. ఎమోషన్స్‌తో పాటు ఈ తరం ప్రేక్షకులను అలరించే ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: సుభాష్ ఆనంద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కర్నాటి రాంబాబు.

# వేసవిలో రామబాణం


● గోపీచంద్

'లక్ష్యం' (2007), 'లౌక్యం' (2014) చిత్రాల తర్వాత హీరో గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మూడో చిత్రానికి 'రామబాణం' టైటిల్‌ను ఖరారు చేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను శనివారం ప్రకటించారు. డింపుల్ హయతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు, ఖుష్బూ కీలక పాత్రలు చేస్తున్నారు. ఇందులో గోపీచంద్‌కు అన్నా వదిన పాత్రల్లో జగపతిబాబు, ఖుష్బూ కనిపిస్తారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఈ సినిమాను నిర్మిస్తున్నారు. గోపీచంద్ కెరీర్‌లో 30వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ తుది దశలో ఉంది. ''బాలకృష్ణగారు మా సినిమా టైటిల్‌ను ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు సామాజిక సందేశం కూడా మిళితమై ఉన్న బలమైన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఈ ఏడాది వేసవిలో ఈ సినిమాను రిలీజ్ చేసేలా సన్నాహాలు చేస్తున్నాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు కథ: భూపతి రాజా, కెమెరా: వెట్రి పళనిస్వామి, సంగీతం: మిక్కీ జే మేయర్.

# థ్రిల్లింగ్ సుందరి


● పూర్ణ

జయప్రద, పూర్ణ, సాక్షి చౌదరి ప్రధాన తారాగణంగా రూపొందిన చిత్రం 'సువర్ణ సుందరి'. చరిత్ర భవిష్యత్తును వెంటాడుతుంది అనేది ట్యాగ్‌లైన్. మాదారపు సురేంద్ర దర్శకత్వంలో ఎమ్.ఎల్. లక్ష్మి నిర్మించిన ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ మూవీ ఫిబ్రవరి 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సురేంద్ర మాట్లాడుతూ – ''గతానికి భవిష్యత్తుకు మధ్య వారధిలా జయప్రదగారి పాత్ర ఉంటుంది. కరోనా పరిస్థితుల కారణంగా సినిమా లేట్‌గా విడుదలవుతోంది. విజువల్ పరంగా కావొచ్చు, కంటెంట్ పరంగా కావొచ్చు.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చే చిత్రం ఇది'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సాయికార్తీక్, సహనిర్మాత: శ్రీకాంత్ పండుగుల.

# వార్‌లో సప్తమి


● సప్తమి గౌడ

'ది కశ్మీరీ ఫైల్స్' వంటి సూపర్‌హిట్ ఫిల్మ్ తర్వాత దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'ది వ్యాక్సిన్ వార్'. కోవిడ్ 19 పరిస్థితులు, దేశంలోని వ్యాక్సిన్ డ్రిల్స్ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, నానా పటేకర్, దివ్య సేథ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ సినిమాలో కన్నడ హిట్ 'కాంతార' ఫేమ్ హీరోయిన్ సప్తమి గౌడ జాయిన్ అయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సినిమా ఫైనల్ షెడ్యూల్ చిత్రీకరణలో సప్తమి పాల్గొంటున్నారు. ఐయామ్ బుద్ధ ప్రొడక్షన్స్ పతాకంపై 'వ్యాక్సిన్ వార్' సినిమాను నిర్మిస్తుండటంతో పాటు ఇందులో నటిస్తున్నారు పల్లవీ జోషి. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టు 15న రిలీజ్ కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, ఉర్దూ, హిందీ, ఇంగ్లిష్, గుజరాతీ, పంజాబీ, భోజ్‌పురి, మరాఠీ, అస్సామీ భాషలతో సహా ఈ సినిమాను మరికొన్ని భాషల్లో విడుదల చేయనున్నారు.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 98481 50278, RNI Regn No. APTEL/2008/23796. 